# కర్నూలు | నంద్యాల వార్త

9 అక్టోబర్ 2025 | గురువారం | పేజీలు 4


# సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ మోసాలే-బుట్టా



**గోనెగండ్ల, అక్టోబరు, 8, ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు అన్ని మోసాలే నని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు ఆదో ఎత్తు అని మాజీ ఎంపీ, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ బుట్టారేణుక అన్నారు. బుధవారం గోనెగ ండ్ల మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ప్రజలను ఎద్దేశించి బుట్టారేణుక మాట్లాడుతూ ప్రస్తుతం అకాల వర్షాల వల్ల రైతులు పంటలు నష్టపోయారని వారికి ఇప్పటి వరకు పరిహారం గురించి సీఎం చంద్రబాబు ఎలాంటి హామీ ఇవ్వలేదని అన్నారు. కూటమీ పార్టీలో రైతులను గురించి పట్టించుకునే నాయకుడే లేడన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అన్ని అమలు చేయకుండా సూపర్ సక్సెస్ అని మీటింగ్‌లు పెట్టు కోవడం కూటమీ నాయకులకే చెల్లిందని ఎద్దేవ చేశారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కి సంబందించిన పోస్టల్ స్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు నీలకంఠ, మాజీ ఎంపీపీ, వైసీపీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు టి. బందేనవాజ్, మురారెడ్డి, కాశీరెడ్డి, దొరబాబు, నరసన్నఆచారి, గ్రామాధ్యక్షుడు కిష్టన్నగౌడ్, చికెన్ రాజా, అల్లాబకాష్, మాజీ సర్పంచ్ దేవేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి పర్యటనలో ఏర్పాట్లను.. పకడ్బందీగా చేయండి..

**: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

**కర్నూలు, హాస్పిటల్అక్టోబర్ 08 ప్రభాతవార్త :**

జిల్లాలో ఈ నెల 16 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్న సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు.. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి వర్యులు టీజీ భరత్ పరిశీలించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న ప్రధాన మంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితో విజయవంతం చేయాలన్నారు... హెలిప్యాడ్ , సభా ప్రాంగణం, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు...కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు..



# రిజిస్ట్రేషన్ విభాగంలో పరిపాలనా.. అస్తవ్యస్తం..!

- జిల్లా రిజిస్ట్రార్ పోస్టులు ఖాళీ
- సబ్ రిజిస్ట్రార్‌ల స్థానంలో ఇన్చార్జీలు
- నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ లు రద్దు అయ్యేనా..
- ఇన్చార్జి డిఐజి పరిస్థితులు చక్కదిద్దేనా..

**రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం.. తీసుకొచ్చే శాఖలలో రిజిస్ట్రేషన్ విభాగం ఒకటి. అలాంటి రిజిస్ట్రేషన్ విభాగం కర్నూలు జిల్లాలో అస్తవ్యస్తంగా మారింది. రెండు జిల్లాలకు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ లు లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. ఇక సబ్ రిజిస్ట్రార్ లు చేయాల్సిన పనులను ఇన్చార్జిలతో నెట్టుకొస్తున్నారు. రిజిస్ట్రేషన్ విభాగం ఎలా ఉన్నా అక్కడ జరిగే పనులు జరుగుతాయి. అయితే నాణ్యత ప్రమాణాలు బాగా ఉంటే.. మరింత ఆదాయం వస్తుందనడంలో సందేహం లేదు. అదే విధంగా ప్రజలకు అందించే సేవలు కూడా మరింత మెరుగ్గా ఉంటుంది. కర్నూలు జిల్లాలో మాత్రం ఆదాయము అంతంత మాత్రమే.. సేవలు అంతంత మాత్రమే అనే విమర్శలు వినిపిస్తున్నాయి.**

**కర్నూలు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగం పనితీరు ప్రస్తుతం తీవ్ర విమర్శలకు గురవుతోంది. ఎక్కడా సరైన అధికారులు లేకపోవడం ఒక కారణం అయితే పోస్టులు ఖాళీగా ఉండడం మరొక్క కారణం రెగ్యులర్ అధికారులకు కాకుండా ఇన్చార్జిల పాలన మరో కారణం అంటే సరైన అధికారులు లేకపోవడం పోస్టులు ఖాళీగా ఉండడం ఇన్చార్జిల పాలనా అంటే ఆ శాఖలో అధికారుల కొరత ఉందనుకుంటారు. అలాంటిదేమీ లేదు సిబ్బంది, అధికారులు పుష్కలంగా ఉన్నప్పటికీ వారిని సరైన పద్ధతిలో ఉపయోగించడంలో ఉన్నతాధికారుల విఫలమయ్యారని చెప్పవచ్చు. జిల్లా రిజిస్ట్రార్ పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. మరి అక్కడికి బదిలీ చేసినప్పటికీ పనిచేసేందుకు అధికారులు అఇష్టత చూపించారు. అందుకు కారణం ఇక్కడి ఉన్నతాధికారుల పనితీరు అని విమర్శలు ఉన్నాయి.

కర్నూలు జిల్లా కేంద్రంలోని కర్నూలు కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఇన్చార్జిలతో కాలం గడుపుతున్నారు. మరి ఆ శాఖలో సబ్ రిజిస్ట్రార్ లు లేరా అంటే చాలామంది ఉన్నారు. కానీ ఇక్కడ అధికారులు పెట్టే కండిషన్స్ ఒప్పుకొని పని చేసేందుకు ముందుకు రాలేదు. దీంతో ఇన్చార్జిలను నియమించి ఆయా



కార్యాలయాల్లో పనులు జరిపిస్తున్నారు. మరి అధికారులు పెట్టే కండిషన్లు అంత భారంగా ఉంటాయా... అంటే సమాధానం ఉండడం లేదు. ఇక కొందరు సీనియర్లను వివిధ కారణాలతో మండల స్థాయి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంచారు. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పనితీరు పూర్తిగా కుంటుపడింది. ముఖ్యంగా ప్రధాన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెగ్యులర్ అధికారుల స్థానంలో ఇన్‌చార్జ్‌లను నియమించడం వల్ల పరిపాలనా సామర్థ్యం తగ్గిపోతోంది. పత్రాల ధృవీకరణలో జాప్యం, రికార్డుల పరిశీలనలో నిర్లక్ష్యం, నిషేధిత భూములు రిజిస్ట్రేషన్లు వంటి అంశాలు ఆ విభాగం మీద ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుభవం ఉన్న సీనియర్ సబ్ రిజిస్ట్రార్‌లను చిన్న గ్రామీణ ప్రాంతాలకు బదిలీ చేయడంతో ఆ విభాగం సమతుల్యతను దెబ్బతీసింది.

• వివరాలు 2లో



## దుర్భర పర్థితిని నుంచి అహ్లాదకర వాతావరణములోకి..

**నంద్యాల, అక్టోబరు 8, ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాలోని స్వర్గధాయ ఒకప్పుడు దుర్భర పరిస్థితిలో ఉండేదని దానిని నేడు అహ్లాదరక పరిస్థితులోకి తెచ్చామని రాష్ట్ర న్యాయ, ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. బుదవారము స్వర్గదామా నుందు 1000 పూలమొక్కలు నాటే కార్యక్రమం లోమంత్రి పాల్గొని అక్కడ మొక్కలు నాటారు. నంద్యాలభీమవరమొ రస్తాలో ఉన్న్న స్వర్గధామ లో మొక్కలెఉ నాటే కార్యక్రమంలో మంత్రి పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఈ స్వర్గధామ చాలా దుర్భర పరిస్థితుల్లో ఉండేదని తాము అతికారములోక వచ్చిన పిదప గత ఏడాది దసరా రోజున4000 మొక్కలు నాటామని వాటి ప్రబావముతో నేడు స్వర్గధామ అందమైన అహ్లాదకర పరిస్థితి కనిపిస్తుందని చెప్పారు. అయితే గతంలో ఈ స్వర్గదామ పబ్లిక్‌కు టాయిలెట్సు గా వాడుకునే స్వవాన వాటికను నవనిర్మాణ సమితి ఒక అహ్లాదకరమైన పరిశుబ్రమైన స్వవాన వాటికగా తీర్చిదిద్దారని అందుకు వారిని అబినందిస్తున్నామని చెప్పారు. ఈస్వర్గదామ రాయలసీమలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో వనపర్థిజడ్చర్ల పట్టణాలనుంచి కూడా వచ్చి స్వర్గదామన్ని ఏవిదముగా నిర్వహించేది తెలుసు కొని పోవడము నంద్యాల స్వర్గదామ యొక్క కృషిని అబినదించ దగ్గ విషయమన్నారు. అంతే కాకుండా ఇందులో పని చేస్తున్నస్వర్గదామ సేవ కులుకూడా ఎవరిని ఇబ్బంది పెట్టకుండా సేవలు అందిస్తున్నారని చెప్పారు. స్వర్గదామ అద్యక్షలు డాక్టరు మదుసూదనరావు మాట్లాడుతూ ఇంకా కొన్ని వసతులు ఈ స్వర్గదామలో చేయవలసిన అవసరము ఉందని చెప్పారు. దాని కోసం అర్థిక వనరుల అవసరమని చెప్పారు. ఇంకొక వైకుంఠ రథం ఇంకా కావలిసి ఉంది అలాగే నంద్యాల చుట్టుపక్కల గ్రామాలకు స్వర్గదామ సేవలను ఇవ్వడానికి మేము రెడీగా ఉన్నామని చెప్పారు.

# వైసిపిలో.. వార్..!



- ఈసారి సీటు నాదే.. ఎర్రకోట
- బుట్టాకు ఎసరు పెట్టిన ఎర్రకోట..?
- 2024 లో కుమారుడికి సిటు దక్కలేదనే కోపంతోనే ఇలా చేస్తున్నారా..?
- అధినేత మాటలను ఎర్రకోట లెక్క చేయడం లేదా..?
- కుమారుడికి టికెట్ ఇస్తే ఓటమి తప్పదా..?
- బుట్టా వైపు అందరి చూపు..!
- వైసీపీ అధినేత కాస్త ఆలోచించండి..!

**స్వయంగా వైసిపి పార్టీ అధ్యక్షుడు జగన్ చెప్పినా.. ఆ ఇద్దరు నేతలు కలిసి పని చేయడానికి ఇష్టపడటం లేదా..? ఆయన ముందు తలూపేసి వచ్చి నియోజకవర్గంలో చేయాల్సిన పనులు చేసేస్తున్నారావ.? మాజీ ఎమ్మెల్యే.. ప్రస్తుతం ఇన్ఛార్జి గా ఉన్న మాజీ ఎంపీకి ఎర్త్ పెడుతున్నారా..? పార్టీ కేడర్ కూడా ఆమెకు సహకరించవద్దని పరోక్షంగా పిలుపునిచ్చారా..? ఎవరా ఇద్దరు..? ఏంటా మంట పెట్టుడు ప్రోగ్రామ్..?కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం వైసీపీ ఇన్ఛార్జ్, మాజీ ఎంపీ బుట్టా రేణుక పదవికి మళ్లీ ఎర్త్ పెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. లోకల్ గా బుట్టా, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి వర్గాల మధ్య గొడవలు పీక్స్ కి చేరాయట. వైసీపీ అధిష్టానం ఇద్దరినీ పిలిచి సర్దుబాటు చేసినా.. ఒక్క రోజులోనే మళ్లీ సేమ్ సీన్ అట..**

**కర్నూలు అక్టోబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి :**





చెన్నకేశవ రెడ్డి తాజాగా చేసిన కామెంట్స్ కాకరేపుతున్నాయి. స్థాని కులు, వలస నేతలు అంటూ.. మాజీ ఎమ్మెల్యే అన్న మాటలు పార్టీ ఇన్చార్జ్ బుట్టా రేణుకను ఉద్దేశించే నన్న చర్చ వైసీపీలో జరుగుతోంది. అయితే, ప్రత్యర్థి పార్టీకి చెందిన నాయకుడు కూడా వలస నేతేనని, చెన్న కేశవ రెడ్డి అన్నది ఆయన్ని ఉద్దేశించేనని కొందరు వివరణలు ఇస్తున్నా.. ఇద్దరి మధ్య ప్రస్తుతం ఉన్న గ్యాప్ దృష్ట్యా.. ఎక్కువ మంది చూపులు బుట్టా వైపే మళ్ళుతున్నాయి. చెన్నకేశవ రెడ్డి ఒక ప్రైవేటు కార్యక్రమంలో ఈ వలస కామెంట్స్ చేశారు. తాను ఇక్కడి భూమి పుత్రుడినని, ఇక్కడి ప్రజలతో తనకు సంబంధాలు ఉన్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమకే అవకాశం ఇస్తానని జగన్ హామీ ఇచ్చారని కూడా చెప్పారట చెన్నకేశవ రెడ్డి. వలస నేతలు రాజకీయంగా బతకడానికి, ధన సంపాదన కోసం, స్వలాభం కోసం ఎమ్మిగనూరుకు వస్తున్నారని, వాళ్ళు ప్రజలకు ఎలాంటి సహాయం చేయరని అనడం పొలిటికల్ సెగలు పుట్టిస్తోంది. మెహర్బాని మాటలు...

• వివరాలు 2లో

# పీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన.. జిల్లా కలెక్టర్



**కర్నూలు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

ఈ నెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోది జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నన్నూరు టోల్ గేట్ సమీపంలోని రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద జరుగుతున్న పార్కింగ్, హెలిప్యాడ్ మరియు సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. 11 ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణం, బ్యారికేడింగ్, కనెక్టివిటీ రోడ్ పనులు అత్యవసరంగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి విభాగం అధికారులను ఆమె సూచించారు. మెయిన్ వెన్యూ, గ్రీన్ రూమ్స్, పారిశుధ్యం వంటి అంశాలపై అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పబ్లిక్ మీటింగ్, పార్కింగ్, హెలిప్యాడ్ వంటి ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తదుపరి నన్నూరు గ్రామ సచివాలయంలో జిల్లా వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. 11 పార్కింగ్ ప్రాంతాల్లో రెండు బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సులు మరియు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సభ ప్రాంగణంలో విఐపీ ల కోసం 10 పడకల హాస్పిటల్, ప్రజల కోసం 20 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్ మరియు ఓర్వకల్లు పిహెచ్సీల వద్ద స్పెషలిస్టు వైద్యులు, ఎమర్జెన్సీ మెడికల్ టీమ్స్, మందులు, స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లు మరియు అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజుతో ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, ఆర్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఓ డా. శాంతికళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, డిపిఓ భాస్కర్, ఐసిడిఎస్ పీడీ విజయ తదితరులు పాల్గొన్నారు.



# భద్రతా ఏర్పాట్లపై.. అడిషనల్ డిజి సమీక్ష..!

**: ప్రధాని బహిరంగ సభ భ ప్రాంతం పరిశీలన..**



**కర్నూలు, అక్టోబర్ 08, ప్రభాత వార్త :**

కర్నూలులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా ఆర్డర్) మధుసూధన్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు సమీపం లోని ఏరో వన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన, పర్యటనకు సంబంధించిన గూగుల్ రూట్ మ్యాప్, డ్రోన్ కెమెరా చిత్రాలు ద్వారా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తూ ఓర్వకల్లు మండలం నన్నూరు సమీపంలోని రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభా స్థలంతో పాటు, పార్కింగ్ ప్రదేశాలు, హెలిప్యాడ్, వాహన డైవర్షన్లు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లపై సమగ్ర వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డిజి మాట్లాడుతూ..ప్రధాని పర్యటన సందర్భంగా కానిస్టేబుల్ స్థాయి నుండి పైస్థాయి వరకు ఉన్న అధికారులనే బందోబస్తు విధులకు కేటాయించాలి. ప్రతి అధికారి తన పరిధిలో విధులపై నిరంతర మానిటరింగ్ చేస్తూ, పూర్తి బాధ్యతతో వ్యవహరించాలి" అని సూచించారు. తదుపరి అడిషనల్ డిజి మధుసూదన్ రెడ్డి నన్నూరు సమీపంలోని రాగమయూరి ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, డ్రోన్ కెమెరా ద్వారా భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, కృష్ణకాంత్, మణికంఠ చందవోలు, దేవరాజ్, ధీరజ్ కునుబిల్లి, దీపికా పాటిల్, ట్రైనీ ఐపీఎస్‌లు, అదనపు ఎస్పీ కృష్ణ మోహన్, డీఎస్పీలు, ఇంటెలిజెన్స్ అధికారులు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## వాహనదారులు.. రోడ్డు ప్రమాదాలను నివారించండి

**: ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్**

**: ట్రాఫిక్ నియమనిబందనలు పాటించకపోతే చర్యలు తప్పవు**

**: థేరిసా కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన**

**ఆత్మకూరు, అక్టోబర్08, ప్రభాతవార్త:**





ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు నివారించే విదంగా వాహన దారులు నియమని బందనలు తప్పని సరిగ్గా పాటించాలని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి ఆర్.రామాంజి నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని థేరిసా జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్ ఆదేశాలతో సబ్ డివిజన్ పరిధిలో అని కళాశాలలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమనిబందనలు సురక్షిత రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని వివరించారు. వాహనదారులు సీట్ బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి సెల్‌పోన్ మాట్లాకుండా సురక్షితంగా వెళ్లాలని తెలిపారు. పాదాచారుల భద్రత, రోడ్డు దాటడం మొబైల్ పోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు మైనరులకు వాహనాలు ఇచ్చి రోడ్డుపై కనిపిస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయక తప్పదని అన్నారు. అతివేగంతో వాహనాలు నడిపే వారిపై నిఘా ఉంచుతామని తెలిపారు. కుటుంబాలను వదిలి చదువు కోసం సుదురా ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా ఉదో ్యగాలు చదువులు, ఇతర తీర్థయాత్రలు, పుణ్యక్షేత్రాలకు వెళ్తాన్న వాహనదారులు రోడ్డు ప్రమాదాలను నివారించి అతి వేగంగా వెళ్లకుండా సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్ కుమార్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# పత్తికొండలో కనిపించని.. హార్టికల్చర్ అధికారులు

**పత్తికొండ, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

పత్తికొండలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన హార్టికల్చర్ అధికారులు కనిపించడం లేదని మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తతెలియడంలేదని రైతులు వాపోతున్నారు. మండల పరిధిలో ఉల్లి రైతులు, పండ్లు పూల తోటలు సంభంధించిన అధికారులు అందు బాటులో లేక పోవడంతో ఇటీవలే కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్ట పరి హారం ఇప్పించేందుకు కిందిస్థాయి అధికారులు పర్యవేక్షించకుండా తమ ఇష్టం వచ్చినట్లు సర్వే రిపోర్టులు ఇస్తూ మామూళ్ళకు పాల్పడుతు ఇష్టం వచ్చినట్లు పేర్లు నమోదు చేస్తు అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు వాపోతున్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరాకు రూ.50 వేలు



ప్రకటిస్తే కిందిస్థాయి అధికారులు మాత్రం వాళ్ళ ఇష్టానుసారంగా సర్వేలు నిర్వహించి ఒక్కోరికి ఒక రకంగా పంటలు నమోదు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తు న్నారు. పత్తికొండ డివిజన్‌లో కేంద్రంలో హార్టికల్చర్ కార్యాలయం లేకపోవడం వలన రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

# 'యువగళం'లో చెప్పారన్నా.. 'విజ్ఞాపనదీక్ష'తో గుర్తుచేస్తున్నాం..!

: 98 డిఎస్సీ టీచర్ల రెగ్యులర్‌కై 'ఛలో విజయవాడ' : ఈనెల 11న విజ్ఞాపనదీక్షకు తరలిరావాలని పిలుపు : 25ఏళ్ళు నష్టపోయాం... ఇప్పటికైనా కనికరించండి : రెగ్యులర్ చేసి మానవత్వాన్ని 'కూటమి' చాటుకోవాలి : మీట్‌లో స్టేట్ లీడర్స్ బైరెడ్డి, బుడ్డేపు కామేష్, బాలిరెడ్డిలు






**డోన్, నవంబర్ 8, ప్రభాతవార్త :** 'మీ సమస్యలన్నీ నేను విన్నాను...అర్థం చేసుకున్నాను... వింటుంటేనే ఎంతో బాధగా వుంది. అన్ని అర్హతలు ఉండి ఉద్యోగం పొంద కుండా కేవలం ఒక చిన్న తప్పిదం కారణంగా 25 సంవత్సరాలు నష్టపోయారు. ఇదెక్కడా జరుగదు. అది మన రాష్ట్రంలోనే ఉపాధ్యాయ నియామకాల్లో జరగడం చాలా దురదృష్టకరం. 98డిఎస్సీలో క్వాలిఫైడ్ అయి సెకండ్‌గ్రేడ్ టీచర్లుగా మినిమం టైం స్కేల్‌తో పనిచేస్తున్న మీ తల్లిదండ్రులను తప్పనిసరిగా అధికారంలోకి వచ్చిన తర్వాత రెగ్యులర్ చేస్తాం, అదేవిధంగా నష్టపోయిన కాలాన్ని పరిగణనలోకి తీసుకుని తప్పనిసరిగా న్యాయం చేస్తా' అన్నారు. ఇది ఎవరో అన్నమాటలు కావివి. సాక్షాత్తు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కీలకభూమికను పోషిస్తున్న ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయానా ఒక ఆత్మీయ సమ్మేళనంలో చెప్పిన అక్షరసత్యాలివి. యువగళం పాదయాత్ర జరిగే సమయంలో మీట్ టు లోకేష్ కార్యక్రమంలో మానాన్న 98డిఎస్సీ ద్వారా 25ఏళ్ళ తర్వాత ఉద్యోగం పొంది ఏడాది పూర్తి అయ్యిందని పర్మినెంట్ చేసే విషయం లేదని ప్రస్తావించగా స్పష్టంగా లోకేష్ సమాదానమిస్తూ జగన్‌గారు మాటలు బాగా చెప్పాడు తల్లీ అంటూ అన్నీ హామీలిచ్చి పట్టించుకోలేదని మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏవిదంగా నియమించారు, ఒక పద్ధతి ప్రకారం ఖచ్చితంగా చేస్తాం. ఏవిదంగా నియమించారన్న దానిపై అవ లోకనం చేసుకోవడంతోపాటు ఎంతో నష్ట పోయారు, అన్ని అర్హతలు ఉండి 25ఏళ్ళ ఉద్యోగం లేకుండా పోయింది. మేము తప్పనిసరిగా వారిని రెగ్యులర్‌చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ఇప్పుడు మంత్రి లోకేష్‌కు వినమ్రతతో గుర్తుచేసేందుకు తాము ఈనెల 11వతేదీ శనివారం విజయవాడ ధర్నాచౌక్‌లో విజ్ఞాపన దీక్షను తలపెట్టినట్లు 98డిఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు. టైంస్కేల్‌తో ఉన్న తమను రెగ్యులర్ చేసి కూటమి ప్రభుత్వం మానవత్వాన్ని చాటుకోవాలని వారు కోరుతున్నారు. 11వతేదీ జరిగే రాష్ట్రస్థాయి విజ్ఞాపనదీక్షకు ఎంటిఎస్ టీచర్లను సమీకరిం చేందుకు నిర్వహించిన సన్నాహక సమావేశానికి అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి (కర్నూలు) ప్రధాన కార్యదర్శి బుడ్డేపు కామేష్ (శ్రీకాకుళం), వర్కింగ్ ప్రెసిడెంట్ మార్తాల బాలిరెడ్డి (ఒంగోలు) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేపట్టే విజ్ఞాపనదీక్ష ఎంతో న్యాయ, ధర్మ సమ్మతం అయ్యిందని అన్ని అర్హతలు ఉండి, ఇంటర్వ్యూలు నిర్వహించుకుని అన్యాయానికి గురై 25ఏళ్ళ తర్వాత రెగ్యులర్ పోస్టుల్లోనే నియామకం అయినప్పటికి మినిమం టైంస్కేల్ వర్తింపచేస్తు రెగ్యులర్ వర్తింపకుండా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రితోపాటు సంబందిత విద్యాశాఖ అధికారులకు కూడా తమ బాదను వెళ్ళగక్కేందుకు జరిగిన అన్యాయాన్ని తెలియచేసి ఎన్నికలకు ముందు యువగళంలో నారా లోకేష్ ఇచ్చిన హామీని గుర్తుచేసేందుకు తాము ఈనెల 11న విజయవాడతో విజ్ఞాపన దీక్షను చేపట్టామన్నారు. ప్రతి ఎంటిఎస్ ఉపాధ్యాయుడు విదిగా సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు. ప్రధానంగా తక్షణమే ఎంటిఎస్ టీచర్లను రెగ్యులర్ చేయాలని, 25ఏళ్లు నష్టపోయిన సర్వీస్‌ను ఆర్థిక ప్రయోజనం లేని నోషనల్ ఇంక్రిమెంట్‌ను పేపర్‌పై జారీచేయాలని అదేవిదంగా రిటైర్మెంట్ వయస్సును 62సంవత్సరాలకు పెంచాలని, రెగ్యులర్‌వారితో సమానమైన వేతనాన్ని ఇవ్వాలని 98డిఎస్సీలో మిగిలిపోయిన క్యారీ ఫార్వర్డ్ పోస్టుల్లో ఇంకా మిగిలిన వారికి ఉద్యోగాలు కల్పించాలని రిటైర్‌మెంట్ అయినవారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరుతూ ఈ దీక్షను చేపట్టినట్లు బైరెడ్డి, బాలిరెడ్డి, బుడ్డేపు కామేష్‌లు చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులను కలిసేందుకు వెళ్లినప్పటి ఫోటోలను వారు పాత్రికేయులకు అందించారు. ఆయా జిల్లాలకు చెందిన సంఘం నాయకులు అనంతపురం రామాంజనేయరెడ్డి, రాంబాబు, అప్పలరాజు, కర్నూలు జిల్లా నాయకులు రామక్రిష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

**– మానవత్వం చాటుకున్న ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి**



**మహానంది, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం మహానందిమండలం బుక్కాపురం మలుపు వద్ద ఆటో కారు ఢీకొన్నాయి. తిమ్మాపురం నుండి నంద్యాలకు ప్రయాణికులను, ఉపాధ్యాయులను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోను వేగంగా వస్తున్న కారు మరో కారును ఓవర్‌టేక్ చేయబోయి అదుపు తప్పి ఆటోను వెనుకవైపు నుండి ఢీకొంది. ఈప్రమాదంలో ఆటో బోల్తా పడడంతో ఉపాధ్యాయులు రాఘవేంద్రమ్మ, ఉమా మహేశ్వరమ్మ, జయరాముడు, ఆటో డ్రైవర్ బాలస్వామిలకు గాయాలు అయ్యాయి. అదేసమంలో అటు వస్తున్న ఎస్ఐ సిబ్బంది మురళీ గాయాలతో ఉన్నవారిని చూసి వెంటనే ఎస్ఐ, సిబ్బంది ప్రజలు ఆటోను పైకిలేపి ఎస్ఐ తన వాహనంలో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘనటపై విచారణ చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు. మానవత్వంతో స్పందించి దగ్గరుండి ఆసుపత్రికి తరలించిన ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని ప్రజలు అభినందించారు.

## రామలింగేశ్వరస్వామి దేవాలయానికి రూ.72 వేలు విరాళం అందజేసిన చెన్నబసప్ప



**కౌతాళంరూరల్, అక్టోబరు 8, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికై గ్రామ పెద్దలు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప బుధవారం రూ.72 వేలు నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు తిక్కయ్య, పూజారప్ప మాట్లాడుతూ ఆలయంలో స్వామివారి నూతన శివలింగం కోసం దాతల నుంచి విరాళం సేకరిస్తున్నామని, గ్రామంలో చేపడుతున్న ఆలయ అభివృద్ధి పనులకు గ్రామపెద్దలు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని రూ.72 వేలు నగదును విరాళంగా అందజేశారన్నారు. దాతకు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు, శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, చంద్రశేఖర్‌స్వామి, నవీన్‌స్వామి, మంజునాథ, సిద్ధు, కోడిగుడ్ల రామాంజనేయ, భీమయ్య, పూగి నాగప్ప, సోమశేఖర్, సూగూరప్ప, చంద్రప్ప, పల్లెద బసవరాజు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## జీఎస్టీ 2.0 కాంపిటీషన్‌లో చల్లా విష్ణుకు ఫస్ట్ ప్రైజ్



**కౌతాళం, అక్టోబరు 8, ప్రభాతవార్త ;** జీఎస్టీ 2.0 కాంపిటీషన్‌లో స్థానిక కళాశాలలో చదువుతున్న చల్లా విష్ణుకు ఫస్ట్ ప్రైజ్ వచ్చింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు, అధ్యాపకులు పరమేశ్వరరెడ్డి, సంధ్యారాణి తదితరులు పాల్గొని చల్లా విష్ణుకు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ అవగాహన-భారత ఆర్థిక వ్యవస్థలో సమగ్రమైన పన్ను సంస్కరణ, భారతదేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన మార్పుల్లో ఒక్కటైన వస్తు మరియు సేవల పన్ను (జీఎస్టీ) 2017 జూలై 1న అమలులోకి వచ్చిందన్నారు. ఒకే దేశం-ఒక పన్ను అనే నినాదంతో వచ్చిన ఈ పన్ను విధానం దేశవ్యాప్తంగా వాణిజాయన్ని ఉత్పత్తిని, సేవలను ఒకే పన్ను చట్రంలోకి తెచ్చిందన్నారు. గతంలో వివిధ రకాల పన్నులు, ఎక్సైజ్ డ్యూటీ, సర్వీస్ ట్యాక్స్, వ్యాట్, ఎంట్రీ ట్యాక్స్ వంటి వేర్వేరు పన్నులను ఒకే వ్యవస్థలో ఏకీకృతం చేయడం జీఎస్టీ ప్రధాన లక్ష్యమన్నారు. దీనిఐ ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యాసరచన పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచాడన్నారు. ప్రతిఒక్కరూ జీఎస్టీ 2.0పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## పెద్దాయనపై డిప్యూటీ తహసీల్దార్ ఆగ్రహం

**– విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం – అడ్డుకున్న తోటి అధికారులు**




**మంత్రాలయం, అక్టోబరు 8, ప్రభాతవార్త;** మంత్రాలయం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సహనం కోల్పోయాడు. కార్యాలయానికి వచ్చిన పెద్దాయనపై దాడి చేసినంత పని చేశాడు. చివరికి తోటి ఉద్యోగులు అడ్డుకోవడంతో వివాదం సద్దుమణిగింది. వివరాల మేరకు మంత్రాలయం పట్టణానికి చెందిన రాఘన్న అనే వ్యక్తి ఓ విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరాడు. అయితే అధికారులు సమాచారం ఇచ్చే గడువు ముగిసినా సమాచారం ఇవ్వకపోవడంతో మరోమారు సమాచారం కోరేందుకు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చాడు. ఆ వ్యక్తి డిప్యూటీ తహసీల్దార్‌ను సమాచారం ఎందుకు ఇవ్వలేదని అడిగారు. దీంతో సహనం కోల్పోయిన డిప్యూటీ తహసీల్దార్ ఆ వ్యక్తిని నానా దుర్భాషలాడాడు. ఆవేశంతో వ్యక్తిపై దాడి చేయడానికి ప్రయత్నించాడు. అయితే అక్కడే ఉన్న తోటి ఉద్యోగులు డిప్యూటీ తహసీల్దార్‌ను అడ్డుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్‌పై గతంలోనే పలు ఆరోపనలు ఉన్నాయి. డిప్యూటీ తమసీల్దార్‌పై పలు ఆరోపణలు ఉన్నా జిల్లా ఉన్నతాధికారులు ఈయనపై చర్యలు తీసుకోవడం లేదు. మండలంలోని ఓ దళిత మహిళను ఈయన బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు డిప్యూటీ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా సమాచారంపై వాదనలు జరిగిన మాట వాస్తవమేనన్నారు. అయితే ఈ విషయం ఆర్‌కే సంబంధమని, కావునా మీరు ఆర్ఐనే అడగాలని సమాధానమిచ్చారు.

## వరద బాధితులకు సరుకులు పంపిణీ చేసిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



**ఆదోని, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డు పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంజరాపోల్ కాలనీ ఇళ్ళలోకి నీరు ప్రవేశించి తిండిగింజలు, బట్టలు ఇంట్లోని సామానులన్ని తడిసిపోయి నష్టపోయిన పేద కుటుంబాలకు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఆదేశాల మేరకు దాదాపు వెయ్యి రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ సొంత ఖర్చులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు మా వార్డు లోని పంజరాపోల్ కాలనీ ఆనుకుని ఉన్న ఆవుదూడ వంక విపరీతమైన ప్రవాహం వస్తుందని అటువంటి సమయంలో ఇళ్ళలోకి నీరు ప్రవహించడమే కాకుండా రోడ్లుపైన రెండు మీటర్ల నీరు ప్రవహించి ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి ఉండదని దయచేసి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఆవు దూడ వంకకు సైడ్ గోడ మరియు అమరావతి నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. బిజెపి నాయకులు పరుశురాం, జమ్మన్న, తిక్కన్న, నాగేష్, తిరుమల పాల్గొన్నారు..

## పిడుగుపాటుతో గొర్రెలు మృతి



**బనగానపల్లె, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** పిడుగులతో కూడిన వానతో బుధవారం మండలంలోని పసుపల గ్రామ సమీపంలో పిడుగుపడడంతో ఐదు గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. వివరాల మేరకు పసుపల గ్రామానికి చెందిన మాదారం మద్దిలేటి కొని న్న సంవత స్రాల నుండి గొర్రెలు పెంచుకుంటూ జీవనం సాగించేవారు. ఉరుములతో కూడిన వర్షం వల్ల పిడుగుపాటుకు ఐదు గొర్రెలు మృతిచెందాయని మాదారం మద్దిలేటి తెలిపారు. ఐదు గొర్రెలు మృతితో దాదాపు రూ.80 వేలు నష్టం జరిగిందన్నారు. మేకలు, గొర్రెల జీవనాధారంతో జీవనం సాగించేవాడినని తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## శ్రీశైలం - నాగార్జునసాగర్‌ల అభయారణ్యంలో ముగిసిన వారోత్సవాలు



**ఆత్మకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్, శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యంలో వారం రోజుల పాటు ఎన్ఎస్‌టిఆర్ సర్కిల్ పరిధిలో వన్యప్రానుల వారోత్సవాల కార్యక్రమాలను అటవీశాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న చేపట్టారు. చివరి రోజు ముగ్గింపు వన్యప్రానుల వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని కరివేన గ్రామంలో డిపాల్‌హైస్కూలులో పర్యావరణం, వన్యప్రానుల అడవి ప్రకృతిపై విద్యార్థులకు డ్రాయింగ్ చిత్రాలను నిర్వహించారు. గెలుపోందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా శ్రీశైలం సబ్ డిఎఫ్ఓ బబితాకుమారి హజరైయ్యారు. వెలుగోడు డిప్యూటి రేంజర్ తహీర్, బైర్లూటి రేంజర్ కృష్ణప్రసాద్, ఆత్మకూరు రేంజర్ ప్రణతిబాయిలు ఈ సందర్బంగా మాట్లాడుతూ నంద్యాల ఎన్ఎస్‌టిఆర్ సర్కిల్ పీల్డ్ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్, ఐఎఫ్ఎస్, ఆత్మకూరు వన్యప్రాని విభాగం డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావో ఆదేశాలతో ఈనెల 2వతేది నుంచి 8వతేది వరకు నల్లమలలో వన్యప్రానుల వారోవాత్సవాల సందర్బంగా కళాశాలలు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు గ్రామీణ ప్రాంతల ప్రజలకు, చెంచు గిరిజనులకు అటవీ వన్యప్రానుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అటవీహక్కుల చట్టాలను దృష్టిలో ఉంచుకోని వన్యప్రానులను కాపాడుకునే విదంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అడవులు సంరక్షణ చేసుకుంటే ప్రకృతితో పాటు అధిక వర్షాలు, పచ్చధనం, అడవిలో ఎన్నో జీవరాశులు, వన్యక్రూరమృగాలు, ఉత్పత్తి చెందుతాయని అన్నారు. నల్లమలలో పెద్దపులి సంరక్షణ చేసే విదంగా అటవీశాఖ అధికారులు విధి నిర్వహణలో ముందుకు వెళ్తున్నారని వివరించారు. వన్యప్రానులను వేటాడిన చంపిన కఠినమైన శిక్షలు అమలు చేస్తామని హెచ్చరించారు. రైతన్నలు అడవికి సమీపంలో సాగు చేస్తున్న పంట పొలాలను వన్యప్రానుల నుంచి నష్టం వాటిలితే రైతులు అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకోని రావాలని వివరించారు. ఉన్నతాధికారులతో ఆదేశాలతో అటవీశాఖ ఆధ్వర్యంలో రైతులకు నష్టపరిహారం చెల్లించే విదంగా చొరవ తీసుకుంటామన్నారు. రాత్రివేళ సమయంలో రైతులు సాగు చేస్తున్న పంటలకు విద్యుత్ తీగలు పొలం చుట్టు కరెంట్ పెట్టరాదని సూచించారు. అటవీశాఖలో ఉన్న చట్టాలపై ప్రజలు అవగాహన కలి ్పంచుకునే విదంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఎఫ్ఎస్ఓలు మహెబుబ్‌బాష, జ్యోతిస్వరూప్, రాంబాబు, ప్రొటెక్షన్ వాచ్చర్లు, పాల్గోన్నారు.

## మొక్కుబడిగా సర్వసభ్య సమావేశాలు




**ప్యాపిలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కరించడం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశాలను నిర్వహిస్తారు. మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాలలో ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాలలో సమస్యలను అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకొని వస్తారు. ఎంతో ప్రాదాన్యత కలిగిన మండల సర్వసభ్య సమావేశాలు నేడు మొక్కుబడిగా మారుతున్నాయి. మూడు నెలలకు ఒకసారి మండలంలో జరిగిన అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందించే సర్వసభ్య సమావేశాలు నామమాత్రంగా మారి తుస్సు మంటున్నాయి. ప్యాపిలి మండల కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో, వైస్ ఎంపీపీ రాజా రూపారాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని మొక్కుబడిగా నిర్వహించారు. కోరం లేక పోవడంతో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ భారతి ఆధ్వర్యంలో ప్రారంభమైన సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ వెంట తెచ్చుకున్న ప్రగతి నివేదికలను చదివి వినిపించి మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...

## పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు..

**కర్నూలు అర్బన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** కల్లూరు మండలం కొంగనపాడు గ్రామం గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శిగా పనిచేయుచున్న రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శి ప్రమోషన్ గ్రేడ్ 5 క్రింద డోన్ మండలం, బోయినపల్లి గ్రామంకు బదిలీ అయినారు. అలాగే పుసులూరు గ్రామ పంచాయతీ నందు పనిచేయుచున్న శశిధర్ యాదవ్ గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శి ప్రమోషన్ గ్రేడ్ 5 క్రింద డోన్ మండలం రామదుర్గం గ్రామ పంచాయతీకి బదిలీ అయినారు. కల్లూరు మండల పరిషత్ నందు పంచాయతీ కార్యదర్శులు ఇద్దరు విధుల నుండి రిలీవ్ చేసినట్లు కల్లూరు మండలం ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తెలిపారు.

## రోటరీ క్లబ్ వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఆదోని, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :** ఆదోని రోటరీ క్లబ్ తుంగభద్ర జోన్ 5 ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత గుండె, డయాబెటిస్ వ్యాధి శిబిరానికి విశేష స్పందన వచ్చిందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్లా, కార్యదర్శి మేఘనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో ఆదోని పట్టణంలోని సీనియర్ ఫిజీషియన్లు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సైఫుల్లా పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు జీవన్ సింగ్ వైద్య పరీక్షలకు వచ్చిన కార్మికులకు ఓపి చీటీలను రాసి ఇచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వైద్య శిబిరంలో 168 మంది మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య పరీక్షలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు, టుడికో, హిమోగ్లోబిన్, క్రియాటిన్, కొలెస్ట్రాల్, యూరిక్ యాసిడ్, థైరాయిడ్, షుగర్, ఈసీజీ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు పనిచేస్తున్న కార్మికుల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వారికి వైద్య పరీక్షలు చేయడంతో వారి ఆరోగ్య సమస్యలను తెలిపి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలపడం జరిగిందన్నారు. వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేసుకున్న మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బందిరోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని వారు తెలిపారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి మునిసిపల్ చైర్పర్సన్ సిహెచ్ లోకేశ్వరి హాజరయ్యారు. అంతకుముందు ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, రెవిన్యూ అధికారి నాసిర్ హుస్సేన్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ సందీప్ వైద్య శిబిరాన్ని సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ను రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. రాబోవు కాలంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రోటరీ క్లబ్ సభ్యులు సోమశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, భరత్ షా, రఘునాథ్ రెడ్డి, ఇతేష్, వికాస్ జైన్, హుస్సేన్ భాష పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ విభాగంలో పరిపాలనా.. అస్తవ్యస్తం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దాంతో పట్టణాల్లో పత్రాల రద్దు, సరిదిద్దే ప్రక్రియలు ఆలస్యమవుతున్నాయి. ఇదే సమయంలో రూరల్ కార్యాలయాల్లో పనిభారం పెరిగి, సాంకేతిక సదుపాయాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కర్నూలు, కల్లూరు కార్యాలయాల్లో గతంలో జరిగిన నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లపై ఇప్పటికీ ఎటువంటి తుది చర్యలు తీసుకోలేదని సమాచారం. ఒక్ఫ్ వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు, ఎండోమెంట్ ఆస్తులు పేరుతో కూడా పత్రాలు నమోదైన కేసులు ఉన్నట్లు చర్చ జరుగుతుంది. వాటిని రద్దు చేయడం... లేదా విచారణ పూర్తి చేయడం ఇలాంటి పనులు ఇంకా జరగలేదు. ఈ ఏడాది మొదట్లో కొందరు సబ్ రిజిస్టర్ లపై డీఐజీకి ఫిర్యాదులు అందగా ఆమె సంబంధిత డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కు ఫార్వర్డ్ చేశారు. వాటిపై ఇప్పటికే విచారణ జరిగిన దాఖలాలు లేవు. అంటే సదరు నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ లను ఉన్నతాధికారులు సమర్థిస్తున్నారా లేక వారి మద్దతుతోనే నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు జరిగాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అప్పట్లో వక్ఫ్ భూముల రిజిస్ట్రేషన్‌పై విమర్శలు ఎదుర్కొన్న అధికారులను.. కొందరు ఉన్నతాధికారులు కాపాడుతున్నారనే విమర్శలు కూడా గుప్పుమన్నాయి.

## వైసిపిలో.. వార్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చెప్పి మోసం చేస్తారని, వలస నాయకుల్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారట కేశవరెడ్డి. ఈ మాటలన్నీ.. బుట్టా రేణుక ను టార్గెట్ చేసినట్టుగానే ఉన్నాయని కొందరంటే.. కాదు కాదు.. టీడీపీ కీలక నేతను ఉద్దేశించినవని వాదిస్తున్నారు మరి కొందరు. ఇద్దరిన్నీ టార్గెట్ చేసి కూడా అలా అని ఉండవచ్చన్నది ఇంకో వెర్షన్. అయితే, జగన్ తమకే అవకాశం ఇస్తారన్న ప్రస్తావన వచ్చింది కాబట్టి.. కచ్చితంగా బుట్టా రేణుకే టార్గెట్ అయి ఉంటుందన్నది ఎక్కువ మంది అభిప్రాయం. ఎన్నికల ముందు నుంచే ఎమ్మిగనూరు వైసీపీలో బుట్టా రేణుక, చెన్న కేశవ రెడ్డి మధ్య వార్ నడుస్తోంది. రేణుక ఇక్కడ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం చెన్న కేశవరెడ్డికి ఏమాత్రం ఇష్టం లేదట. 2024 ఎన్నికల్లో వైసీపీ టికెట్ తన కుమారుడు జగన్ మోహన్ రెడ్డికి దక్కకుండా రేణుక పోటీ పడ్డారన్న కోపం మాజీ ఎమ్మెల్యేకి గట్టిగా ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. వైసీపీ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ బుట్టాకు ఇవ్వడం, చెన్న కేశవరెడ్డి వర్గం సహాయ నిరాకరణ ఇక్కడ బహిరంగ రహస్యం. కారణం ఏదైనా ఎమ్మిగనూరు బరిలో ఓడిపోయారు బుట్టా. చివరికి నియోజకవర్గ ఇన్చార్జిగా కూడా ఆమె ఉండకూడదని, తన కుమారుడు జగన్ మోహన్ రెడ్డిని నియమించాలంటూ చెన్న కేశవరెడ్డి చేయని ప్రయత్నమే లేదట. అయితే బుట్టా కు కాకుండా ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి కుమారుడికి టికెట్ ఇస్తే మాత్రం.. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి మూడవ సారి గెలుపు తథ్యం అనే చర్చ జోరుగా సాగుతోంది. వైసీపీ అధినేత మరోసారి ఛాన్స్ బుట్టాకే ఇస్తే.. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఓ వ్యాపార వేత్తకు పగ్గాలు అప్పగించడంతో పార్టీని పూర్తిగా భ్రష్టు పట్టించడంతో పార్టీ సీనియర్ నాయకుల అందరి చూపు బుట్టా వైపు చూస్తున్నట్లు.. కూటమి ప్రభుత్వంలో రాజీనామాలు చేసి వైసిపిలో చేరుతున్న నాయకులే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో.. విభేదాలను పరిష్కరించేందుకు వైసీపీ అధిష్టానం దశల వారీగా అనేక ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరికి ఇటీవల నియోజకవర్గ సమీక్షలో భాగంగా బుట్టా రేణుక, చెన్న కేశవ రెడ్డి కుమారుడు జగన్ మోహన్ రెడ్డిని కూర్చోబెట్టి మాట్లాడారట పార్టీ అధ్యక్షుడు జగన్. ఇద్దరూ కలిసి కార్యక్రమాలు చేయాలని గట్టిగా చెప్పారట. ఆ తరువాత డిజిటల్ బుక్ ఆవిష్కరణ మాత్రం కలసి నిర్వహించారు. కానీ, అదే రోజు రాత్రి ఓ ప్రైవేటు కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి తన వ్యాఖ్యలతో పరిస్థితి ఏమాత్రం మారలేదనే సంకేతాలు ఇచ్చారన్న చర్చ వైసీపీలో జరుగుతోంది. చెన్నకేశవ రెడ్డి మాటలకు రెండు అర్థాలు తీస్తున్నాయట వైసీపీ శ్రేణులు. వలస నేతలు అన్నవి బుట్టా రేణుక టార్గెట్ గా చేసినట్టుగా చేసిన వ్యాఖ్యలని, ఆమెకు సహాయ నిరాకరణ చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినట్టుగా ఉందని చర్చించుకుంటున్నారు. మరోవైపు జగన్ తమకే హామీ ఇచ్చారని చెప్పడం ద్వారా ఈసారి టికెట్ బుట్టా రేణుక కు కాదని క్లారిటీ ఇచ్చేసినట్టేనంటున్నారు. చెన్న కేశవరెడ్డి వ్యాఖ్యలతో నియోజకవర్గ కేడర్లో మరింత గందరగోళం ఏర్పడుతోంది. మొత్తం మీద బుట్టా రేణుకకు ఎసరు పెట్టేస్తారా..? అన్న చర్చ మాత్రం ఎమ్మిగనూరులో హాట్ హాట్ గా నడుస్తోంది. అయితే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాత్రం 2024 ఎన్నికల్లో గెలుపు కోసం గట్టిగా కృషి చేసిందని.. మరో సారి ఛాన్స్ ఇస్తే గెలుపు పక్కా అనే చర్చ జరుగుతోంది. మరి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గం టికెట్ విషయంలో కాస్త ఆలోచించాల్సిన అవసరం ఏంతైనా ఉంటున్నారు నియోజకవర్గ ప్రజలు.

## దాడి కేసులో ఇద్దరికీ జైలు శిక్ష



**చిప్పగిరి, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** ఇంటి స్థలం విషయంలో మనస్పర్ధలకు గురైన అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణ జైలు శిక్షకు దారితీసింది. ఎస్ ఐ ఏపీ శ్రీనివాసులు చెప్పిన కేసు వివరాలు మేరకు.. చిప్పగిరి మండలం బంటన హాల్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు ధనుంజయ రెడ్డి , చిన్న బసిరెడ్డిల మధ్య ఇంటి స్థలం విషయంలో అసలు చోటుచేసుకున్నాయి. దీన్ని మనసులో పెట్టుకుని 2016 జూన్ 26వ తేదీన పొలం వద్ద ఉన్న ధనుంజయ రెడ్డి పై చిన్న బసిరెడ్డి ఆయన కుమారుడు భూపాల్ రెడ్డి కొడవలితో దాడి చేశారు. ఈ దాడిలో ధనుంజయ రెడ్డికి తలకు చేతులకు బలమైన గాయాలయ్యాయి. ధనుంజయ రెడ్డి ఫిర్యాదు మేరకు అప్పుడు ఎస్సై మస్తాన్ వలి కేసు నమోదు చేశారు. ఈ కేసు పై ఆదోని అసిస్టెంట్ సెషన్ కోర్టు లో విచారణ జరిగింది. ఈ కేసులో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జీ వై నారాయణ ఏ1 నిందితుడు భూపాల్ రెడ్డికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. పదివేల జరిమానా విధించారు. ఏ 2 నిందితుడు చిన్న బసిరెడ్డికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. పదివేల జరిమానా విధించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోతిలాల్ నాయక్ వాదనలు వినిపించినారు. చిప్పగిరి కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ పా6ల్గొన్నారు.

## మనోహర్ ఆర్మీ 4వ వర్ధంతి రక్తదానం




**ఎమ్మిగనూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండలం లోని కనకవీడు పేట గ్రామానికి చెందిన కీ శే మనోహర్ ఆర్మీ 4 వర్ధంతి సందర్భంగా బుధువారం స్థానిక మహాత్మా గాంధీ బ్లడ్ సెంటర్ ఎమ్మిగనూరు లో రక్తదానము నిర్వహించారు. వారు గత నాలుగు సంవత్సరాలుగా మనోహర్ తల్లి దండ్రులు, స్నేహితులు మరియు కనకవీడు పేట గ్రామ ప్రజల సహకారంతో రక్తదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం లో యువత పాల్గొని ప్రోత్సాహం అందించిరు. అందులో వివేకానంద తిరుమల్ మాట్లాడుతూ దేశ సేవ కొరకు సేవలు చేసిన మనోహర్ దేశ సేవ లో ప్రాణలు వదిలినా వారి సేవలు గ్రామా యువకులు చేయడం ఎంతో సంతోషమన్నారు. రాము, రవి, రమేష్, రామాంజినేయులు, తిరుమలేష్, శివకుమార్ మరియు లాబ్ టెక్నీషియన్ విస్వకాంత్, సుభాష్. ఇలాంటి మంచి కార్యక్రమాలు భవిష్యత్తు లో మరింత నిర్వహిస్తు ఉంటాము అని తిరుమల్ మరియు రాము తెలియజేశారు.

## బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిఎస్టీ 2.0 వారోత్సవాలు




**బనగానపల్లె, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యాడైరెక్టర్ వారి అదేశాల ప్రకారం జిఎస్టీ 2.0 సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమంపై కళాశాలలో వాణిజ్యవిభాగ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ లలిత అధ్యక్షత వహించడం జరిగింది. ఈసందర భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ 2.0తో సరళతరం చేసిన పన్నుల విధానంతో పేద మధ్య తరగతి విభాగం వారికి అనేక లాభాలున్నాయంటూ తెలిపారు. ప్రస్తుతం తగ్గిన పన్ను విధానం ద్వారా ప్రజలు తమ ఆదాయాన్నిపొదుపు చేసుకోవడమే కాకుండా ఆ పొదుపును ఇతర మార్గాల ద్వారా అభివృద్ధికి వినియోగించుకోవచ్చన్నారు. కామర్స్ ఇంచార్జీ డా.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు జిఎస్టీని సులభతర పద్ధతి ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి విద్యార్థులకు జిఎస్టీ సేవింగ్స్‌పై ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ర్యాలీని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కామర్స్ విభాధిపతి రామకృష్ణ, అధ్యాపకులు డా.నాగ తిమ్మయ్య, పి వరలక్ష్మీ, సి మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐరన్‌బండ రోడ్డుకు గుంతలు పూడ్చిన టీడీపీ నాయకుడు



**గోనెగండ్ల, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఐరన్‌బండ గ్రామానికి వెళ్లే గుంతలు రోడ్డుకు బుధవారం టీడీపీ మాజీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్ తన స్వంత ఖర్యుతో మట్టి వేసి పూడ్చి వేశారు. గోనెగండ్ల నుంచి ఐరన్‌బండ గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరం ఉంటుంది. ఈ దారి వెంట ఐరన్‌బ ండ, ఎన్నెకండ్ల గ్రామాల ప్రజలు ప్రతి రోజు వెలుతుంటారు, అయితే గత ఐదేళ్లగా గుంతలు పడి పోవడంతో వాహనాల రాక పోకలను ఇబ్బందిగా మారింది. దీన్ని గమనించిన టీడీపీ నాయకుడు నజీర్‌సాహెబ్ ట్రాక్టర్‌తో మట్టి తోలి గుంతలను పూడ్చి వేశారు. దీంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఏ.పి.మోడల్ స్కూల్ విద్యార్థులకు ఐ.డి.కార్డులు



**ఆలూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఆలూరు నందు ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎస్ఎంసి కమిటీ వారు తమ సొంతత ఖర్చులతో ఐ.డి.(గుర్తింపు) కార్డులను తయారు చేయించి విద్యార్థులకు అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్, స్కూల్ సిబ్బంది, ఎస్ఎంసి కమిటీ వారు పాల్గొన్నారు.

# నేటి యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

**కర్నూలు, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి :** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపుమేరకు సర్దార్ భగత్ సింగ్ జయంతి వారోత్సవాల సందర్భంగా స్టాప్ డ్రగ్స్ స్టార్ట్ స్పోర్ట్స్" అనే నినాదంతో వాల్ పోస్టర్లను జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న, నగరనాయకులు చంటి అంజి లతో కలిసి డాక్టర్ రమణ గారు ఆవిష్కరించారు. డా.రమణ గారు మాట్లాడుతూ యువజన త్యాగానికి, ధైర్యానికి ప్రతీక షాహిద్ భగత్ సింగ్ అసమానతలపై ఎగసిపడిన విప్లవ పతాకం! ఆనాడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ తెల్లదొరలపై ఆయన చేసిన తిరుగుబాటు యావత్ భారత దేశాన్ని ఆకర్షించింది భారత మాతా దాస్యసుఖాలకు తెంచేందుకు 23 ఏళ్ల వయస్సులో నవ్వుతూ ఉరి కొయ్యలను ముద్దాడి, సామ్రాజ్య, మతోన్మాద




వ్యతిరేక పోరాటాలకు భావి తరాలకు దిక్సూచిగా నిలిచిన జ్వలించే నిప్పు కణిక భగత్ సింగ్ అని అటువంటి భగత్ సింగ్ అడుగుజాడల లో నేటి యువత మత్తు పదార్ధాలకు, చెడు వ్యసనాలకు దూరంగా నడుస్తూ దోపిడి, కులమత రహిత సమ సమాజ నిర్మాణంలో యువత కంకణ బద్ధులు అవ్వాలని యువతకు పిలుపు నిచ్చారు. ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు నగర కార్యదర్శి బిషన్న లు మాట్లాడుతూ నేడు దేశంలో 30 శాతం ఉన్న యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున తరుణంలో యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందకపోయినా, నేడు కళాశాల స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకు అలాగే పట్టణ ప్రాంతం నుండి గ్రామీణ ప్రాంతాలకు కూడా మాదక ద్రవ్యాలు అందుబాటులోకి రావడం నేడు పాలకులు సిగ్గు పడాల్సిన అంశం అని నేటి యువత మత్తు పదార్ధాలకు బానిసలై నిరస్యంలో యువత నిర్వీర్యం అవ్వడం ఆందోళన చెందాల్సిన అంశం అని ఆందోళన వ్యక్తం చేశారు. అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలులోకి తీసుకురావాలని భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ వ్యాప్త ఉద్యమానికి ఎఐవైఎఫ్ ఇప్పుకికే నాంది పలికింది అని భవిష్యత్తులో పాల కుల మెడలు వంచి యువత తమ హక్కులను కాపాడుకొనే బాధ్యత నేటి యువతపై ఉన్నది అని ఆయన పేర్కొన్నారు.

# కీటక జనిత వ్యాధుల నియంత్రణపై అవగాహన శిక్షణ

**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాంధీనగర్ మీటింగ్ మాలు నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆర్.వెంకటరమణ ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.




ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు వ్యాధఙ,భోధకాలు వంటి వ్యాధులు దోమకాటు వలన వస్తుందని, గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో దోమ కాటుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు జ్వరాలపై అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలపై వారికి తెలియజేశారు. దోమల కాటు వలన జరిగే ప్రాణహాని గురించి ప్రజలకు అవగాహన ప్రతి శుక్రవారం ప్రజలు ఫ్రైడే డ్రైడేపై వివరించారు. ఈ కార్యక్రమంలో డా.నిర్జాన్, మలేరియా అధికారి చంద్రశేఖర్, సహాయ జిల్లా అధికారి సత్యనారాయణ, పాల్గొన్నారు.

# ఆలూరుకు భారీగా తరలివెళ్లిన టీడీపీ నాయకులు

**హొళగుంద, అక్టోబరు 8, ప్రభాతవార్త ;** హొళగుంద మండలం నుంచి ఆలూరుకు టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు బుధవారం భారీగా తరలివెళ్లారు.



ఆలూరులో జరిగే సమన్వయ కమిటీ సమావేశానికి విచ్చేస్తున్న టీడీపీ జోనల్-5 ఇన్‌చార్జి బీద రవిచంద్రయాదవ్, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్‌బాబు, వాల్మీకి నాయకురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, హాజరవుతుండడంతో మండలం నుంచి భారీగా తరలివెళ్లినట్లు తెలిపారు. ఆలూరులో జరిగే సమావేశాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. మండల కన్వీనర్ వీరన్నగౌడ, ఈడిగ రాజేంద్రగౌడ్, కాడసిద్దప్ప, డి.ఎస్.బాషా, దిడ్డి వెంకటేష్, సీబీఎన్ ఆర్మీ ముల్లా మోహిన్ అబ్దుల్ సుభాన్, బుడగ జంగాల రామంజి పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

**హాలహర్వి, అక్టోబరు 8, ప్రభాతవార్త;** సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ వరలక్ష్మి హెచ్చరించారు. బుధవారం మండలకేంద్రమైన హాలహర్విలోని బీసీ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ బీసీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పథకం నిధులతో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపి వేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచు మల్లికార్జున, ఈఓపీఆర్‌డీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓం ప్రకాష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి శిక్షణా కార్యక్రమం

**పగిడ్యాల, అక్టోబరు 8,ప్రభాతవార్త :** మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమము ముగిసిందనీ ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగేంద్ర కుమార్ అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన అంశాలపై అవగాహన పెంచు




కొని ఆచరణలో పెట్టవలసిన అవస్యకత ఎంతైనా వుందనీ ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగేంద్రకుమార్ సూచించారు. శిక్షకులు పి.చంద్రశేఖర్, రాఘవేంద్రబాబు ఆచారిలు గ్రామ పంచాయతీలలో సొంతమూల ఆదాయం, స్వాట్ విశ్లేషణ ద్వారా ఆర్థిక పరిపాలన మౌళిక సదుపాయాలను అంచానావేసి గ్రామ ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతాయి. బలాలే. బలహీపతలే. అంతర్గత బహుల అంశాలను విశ్లేణ పూర్వకంగా శిక్షకులు పి.చంద్రశేఖర్, రాఘవేంద్రబాబు ఆచారి వివరించారు. నెహ్రూనగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, ప్రాతకోట సర్పంచ్ పిట్లల శేషమ్మ, పాతముచ్చుమర్రి సర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇన్‌జనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఫయాజ్అహ్మద్

**ఆదోనిలీగల్, అక్టోబరు08, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయిట్ సెక్రటరీగా ఫయాజ్‌అమ్మద్‌ను నియమిస్తూ ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం, మార్గదర్శకం



అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, యువ నాయకుఉ జయమనోజ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా పప్పుశనగ విత్తనాలు పంపిణీ

**మద్దికెర, అక్టోబరు 8, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మద్దికెరలో గురువారం సబ్సిడీ పప్పుశనగ విత్తనాలను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు చేతులమీదుగా పంపిణీ చేస్తున్నట్లు ఏఓ రవి, టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు తలిఇపారు. టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు మండలంలోని రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టబోయే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రసంగిస్తారన్నారు. పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేటి నుంచి పప్పుశనగ విత్తనాలకై రిజిస్ట్రేషన్

**దేవనకొండ, అక్టోబరు 8, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సబ్సిడీ పప్పుశనగ విత్తనాలు కావాల్సిన రైతులకు గురువారం నుంచి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రబీ సీజన్ కింద మండలానికి జేజీ11 అనే రకం 500 క్వింటాళ్లు మంజూరయ్యాయన్నారు. రైతులు ఆధార్‌కార్డు, మొబైల్ నంబర్ తీసుకుని వెళ్లి బయోమెట్రిక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. నల్లరేగడి నేల ఉన్న గ్రామాలు మాత్రమే శనగల పంపిణీ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. శనగలు ఒక క్వింటం పూర్తి ధర రూ. 7800 ఉండగా, సబ్సిడీ రూ.1950 పోగా, రైతు రూ.5850 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక రైతుకు ఒక క్వింటం మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

# జాతీయ ఆహార నూనెగింజల పథకాన్ని వినియోగించుకోండి

**– జిల్లా వ్యవసాయ అధికారిణి పి.యల్.వరలక్ష్మి**

**వెల్దుర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** జాతీయ ఆహార నూనెగింజల పథకాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి పి.యల్.వరలక్ష్మి రైతులకు సూచించారు. మండలంలోని రామళ్లకోట రైతుసేవాకేంద్రంలో ఏఓ అక్బర్ బాష అధ్యక్షతన బుధవారం రైతులతో సమావేశం



నిర్వహించారు. వాల్యూ చైన్ క్లస్టర్‌లో భాగంగా శ్రీ నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నీటివసతి ఉన్న రైతులకు ఉచితంగా విశిష్ట (టీసీజీయస్1694) వేరుశనగ విత్తనాలను జిల్లావ్యవసాయాధికారిణి పి.యల్.వరలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జెడిఏ వరలక్ష్మి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పంటనమోదు చేసుకోవాలన్నారు. పంటనమోదు చేసుకున్న వారికే వ్యవసాయ రాయితీ ఫలాలు వస్తాయన్నారు. పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్ వేరుశనగ పంటసాగులో తీసుకోవాల్సిన మెలుకువలను వివరించారు. అనంతరం బొమ్మిరెడ్డిపల్లి రైతుసేవా కేంద్రంలో రాయితీ పోగా రైతులకు క్వింటానికి రూ.5,850 రుపాయలు చెల్లించి శనగవిత్తనాలను తీసుకోవచ్చన్నారు. జిల్లావ్యవసాయా ధికారి చేతుల మీదుగా రైతులకు శనగవిత్తనాలను పంపిణీ చేశారు. ఏఓ అక్బర్‌బాష, సర్పంచ్ పి.నిర్మల,ఎఫ్‌పిఓ ఛైర్మెన్ వెంకటేశ్వర్లు, ఏఇఓ అజయ్‌భార్గవ్, రైతుసేవాకేంద్రం సిబ్బంది తనూజ, ప్రమీలారెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ మూల పెద్దమ్మ దేవస్థానంలో హుండీ లెక్కింపు

**– అమ్మవారి హుండీ ఆదాయం రూ.8,10,575**

**గడివేముల, అక్టోబరు 8, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ మూల పెద్దమ్మ దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నంద్యాల పర్యవేక్షణ అధికారి పి.హరిచంద్రా రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.రామలింగారెడ్డి, గ్రామపెద్దల ఆధ్వర్యంలో చేపట్టారు. వారు మాట్లాడుతూ ఇందులో హుండీ హుండీ ఆదాయం సుమారు నెలల తర్వాత లెక్కించడం జరిగిందన్నారు.



దేవస్థాన అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# ఈనెల 10న పశువులకు ఉచిత గర్భకోశవ్యాధుల చికిత్స శిబిరం

**పాములపాడు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం కింద పశవులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఈనెల 10 తుమ్మలూరు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరానికి నంద్యాల డిప్యూటి డైరెక్టర్ వెలుగోడు అసిస్టెంట్ డైరెక్టర్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం ఉదయం 6.30 నుండి 11 గంటల వరకు నిర్వహించడం



జరుగుతుందన్నారు. ఈశిబిరంలో ముఖ్యంగా గర్భకోశ సమస్యలతో ఉన్న పశువులను పరీక్షించడం, చికిత్స చేయడం, దూడలకు నట్టల నివారణ మందులు తాపడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థి బస్సు సమస్యలు పరిష్కరించాలి

**కొత్తపల్లె, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మండలంలోని విద్యనభ్యసించడానికి వస్తున్నటువంటి పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు విద్యార్థి బస్సు సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దినేష్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి కోరారు. ఈసందర్భంగా ఆత్మకూరు ఆర్టీసి డిపో మేనేజర్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం



అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని మారుమూల ప్రాంత విద్యార్థులకు కొత్తపల్లి మండలంలో విద్యనభ్యసించడానికి వస్తున్నవారికి విద్యార్థి బస్సులు ఏర్పాటుచేసి ఆ విదా ్యర్థి బస్సులలో స్త్రీ శక్తి మరియు ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి బస్సుల్లో స్త్రీ శక్తి మరియు ప్యాసింజర్‌లను ఎక్కించుకోవడం ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతన్నారన్నారు. విద్యార్థి బస్సులలో స్త్రీ శక్తి మరియు ప్యాసింజర్లను ఎక్కించుకోవడం ద్వారా సరైన సమయంలో కళాశాలలకు, పాఠశాలలకు విద్యార్థులు వెళ్లలేకపోతున్నారన్నారు. విద్యార్థి బస్సుల్లో స్త్రీ శక్తి, ప్యాసింజర్లు లేకుండా కేవలం విద్యార్థి బస్సులుగానే నడపాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల వందలాది మంది విద్యార్థులతో ఆర్టీసి డిపోను ముట్టడిస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు తేజ, జగదీష్, లక్ష్మన్, సంజయ్ నితిన్, వేణు, శ్రావన్ సాలయ్య పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజనాన్ని తనిఖీచేసిన తహాశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్

**రుద్రవరం, అక్టోబర్ 8,ప్రభాతవార్త:** విద్యార్థులకు పౌష్టికాహారంతో నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని తహాశీల్దార్ దోని అల్‌ఫ్రేడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తహాశీలా ్దర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



మధ్యాహ్నభోజన పథకం అమలును పరిశీలించి తయారుచేసిన వంటలు, అన్నం, సాంబారు. ఉడికేసిన కోడుగుడ్లను చిక్కిల రుచిని చూసి మధ్యాహ్నభోజనాన్ని విద్యార్థులు సుమారు 320 మంది భోజనం చేస్తున్నారని అది చూసి ఆయన సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. వంటలు శుభ్రంగా రుచిసుచిగా ఉన్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఆయన వెంట విఆర్వో సంజీవరెడ్డి, పాఠశాల ప్రధనోపాధ్యాయుడు వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# గ్రంధాలయం సెస్ చెల్లించని మున్సిపాల్టి

**– దాదాపు రూ.75 లక్షలు బకాయి**

**నందికొట్కూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** పట్టణ ప్రజలకు విజ్ఞానాన్ని పెంపొంధించేందుకు ఏర్పాటు చేసిన గ్రంధాలయానికి ప్రజల నుండి ఇంటిపన్ను చెల్లించే సమయంలో గ్రంధాలయ పన్నును మున్సిపాలిటి వారు వసూలు చేస్తారు. ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేసిన డబ్బును గ్రంధాలయానికి చెల్లించక పోవడంతో అది దాదాపు రూ.75 లక్షలకు




చేరిందని గ్రంధాలయ నిర్వాహకులు తెలిపారు. అసలే గ్రంధాలయం భవనం శిథిలావస్థకు చేరుకుందని దీంతో ప్రస్తుతం అద్దె భవనంలో ఏర్పాటు చేసి వేల రూపాయలు అద్దె చెల్లిస్తున్నారు. గ్రంధాలయానికి చెల్లించాల్సిన నిధులను మున్సిపల్ వారు చెల్లిస్తే నూతన భవనం చెల్లించేందుకు దోహద పడుతుందని, ప్రజల నుండి గ్రంధాలయ సెస్సు పేరుతో వసూలు చేసిన లక్షలాధి రూపాయలు వెంటనే గ్రంధాలయానికి చెల్లించి గ్రంధాలయ అభివృద్ధికి సహాకరించాలని గ్రంధాలయ పాఠకులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పంచాయితీ వారు వసూలు చేసిన గ్రంధాలయ సెస్సు దాదాపు రూ.6 లక్షలు చెల్లించాల్సి ఉందని నిర్వాహాకులు తెలిపారు. కోట్లాది రూపాయల ఆదాయం ఉన్న మున్సిపాల్టిలో గ్రంధాలయ సెస్సు చెల్లించక పోవడంపై పాఠకులు, ప్రజా సంఘాలు సైతం అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు, గ్రామ పంచాయితీ అధికారులు స్పంధించి వెంటనే నిధులను గ్రంధాలయానికి చెల్లించాలని పలువురు కోరారు. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా అలాగా మాకు సంభంధం లేదు మాకు సంభంధం అంటు అయినా చూస్తామని సమాధానం ఇచ్చారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**జూపాడుబంగ్లా, అక్టోబరు 8, ప్రభాతవార్త :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని జడ్పీహెచ్ స్కూల్ నందు విద్యార్థులకు పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జున విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సురక్షిత రోడ్డు



ప్రవర్తనకు సంభంధించిన ముఖ్యమైన అంశాలపై హెల్మెట్ మరియు సీట్ బెల్టుల ప్రాధాన్యతపై, పాదాచారుల భద్రత వారు సురక్షితంగా రోడ్డు దాటడం గురించిన వివరాలపై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతు డ్రైవింగ్ చేస్తే జరిగే ప్రమాదాలను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అహోబిలంలో కొత్త కేశఖండనశాల

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో కొత్త కేశఖండనశాలను బుధవారం అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథ యతింద్ర మహాదేశికన్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీలక్ష్మీనరసింహస్వామి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు అధిక సంఖ్యలో వస్తున్నారు. భక్తుల సౌకర్యం కోసం వందమంది ఒకేసారి కేశఖండన చేయించుకునే విధంగా సదుపాయం కల్పించామన్నారు. మహిళలకు, పురుషులకు ప్రతే ్యక స్నానపు గదులు ఏర్పాటు చేశామన్నారు. అహోబిల క్షేత్రం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

# 10న డాక్టరు రామిరెడ్డి పార్కు వేలం

**కోవెలకుంట్ల, అక్టోబరు 8,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణ శివారుల్లో కుందూ నది పక్కన డాక్టరు రామిరెడ్డి ఆర్థిక సహాయంతో నిర్మించి రామిరెడ్డి పార్కును వేలం వేస్తున్నామని ఈఓ ప్రకాష్‌నాయుడు చెప్పారు. బుదవారము అయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కుందూ నది పక్కన నిర్మించి డాక్టరు రామిరెడ్డి పార్కులను ఒక ఏడాది పాటు వేలం వేస్తున్నాము,ఇందులో దుఖాణాలు, వేయికిల్ స్టాండు, తినుబండారాలు పార్కు చూడటానిక వచ్చే పర్యాటకులతో ఫీజు వసూలు చేసుకోవడానికి వేలం



నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో జిల్లా కలెక్టరు, జిల్లా పంచాయితీ అదికారులు అనుమతి ఇచ్చారని చెప్పారు. వేలములో పాల్గొనే వారు దరావత్తు రూ 50000 చెల్లించాలని చెప్పారు. వేలంలో ఎక్కువ పాట పాడిన వారు వెంటను పాడిన మొత్తం చెల్లించాలని చెప్పారు. వేలం దక్కని వారు వారు చెల్లించిన రుసుము తిరిగి చెల్లించడము జరుగుతుందని చెప్పారు.

# రేపటి నుండి మండల స్థాయి క్రీడా పోటీలు

**తుగ్గలి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలంలో ఈ నెల 10 నుండి(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) మండల స్థాయి క్రీడా పోటీలను రామలింగయ్యపల్లె హైస్కూల్ ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని డివిజనల్ స్పోర్ట్స్ కో-ఆర్డీనేటర్ చందునాయక్, మండల స్పోర్ట్స్ కో ఆర్డీనేటర్



వేణుగోపాల్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని హైస్కూల్ నందు స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చందునాయక్ మాట్లాడుతు మండల స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యెగా, చెస్, అథ్లెటిక్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో ఉత్మ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను డివిజన్ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్పోర్ట్స్ కో ఆర్టీనేటర్ పాండురంగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు రంగస్వామి, భాస్కర్‌నాయక్,కదిరప్ప నాయక్, ఎస్.పి.రంగస్వామి, జయలక్ష్మి,, సులోచన పాల్గొన్నారు.

# బారత ప్రదాని మోడీ శ్రీశైలం పర్యటనవిజయవంతము చేయండి

**నంద్యాల, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మన బారత ప్రదాని నరేంద్రమోడీ శ్రీశైలం పర్యటన ప్రతి జనసేన కార్యకర్తలు దగ్గరుండి విజయవంతము చేయాలని నంద్యాల జనసేన పార్టి నాయకులు భనవాసి (శ్రీనివాసులు)వాసు కోరారు. శ్రీశైలం పవిత్రక్షేత్ర వాతావరణములో మన దేశ ప్రదాని మోడీ అడుగుపెట్టనున్న వేళ జనసేన నాయకులు నిత్యఅన్నదాన దాత భనవాసి(శ్రీనివాసులు) వాసు, నాటి వెంకటేశ్వరు ప్రజలతో కలిసి పర్యటన విజయ వంతము చేయాలని పిలుపు



నిచ్చారు. ఈ నెల 16వ తేదిన జరుగనున్న ప్రదానమంత్రి యాత్రకు సంబందించి వారు బుదవారము ఒక ప్రకటనలో తెలిపారు. భనవాసి వాపసు మాట్లాడుతూబారతీయ అధ్యాత్మిక వారస త్వానికి శ్రీశైలం ప్రతీక అటువంటి స్థలానికి ప్రదాన మంత్రి రాక తెలుగు ప్రజలకు గర్వకారణం దేశాన్ని అబివృది ప్రస్థానములో ముందుకు నడిపిస్తున్న నరేంద్రమోడీ ఈ యాత్రచారిత్రాత్మకంగా నిలవాలని అకాంక్షిస్తున్నాం అన్నారు. నాగివేంకటేశ్వర్లు మాట్లాడుతు బారతీయ సంస్కృతిలో అధ్యాత్మికత విలువ లను పరిరక్షిస్తున్న ప్రదాని శ్రీశైలాన్ని దర్శించుకోవడము ప్రజల జీవితాల్లో స్ఫూర్తినింపుతుంది. ఈ పర్య టన విశ్వాసానికి అబివృద్ధికి ఏకతకు చిహ్నంగా నిలుస్తుందన్నారు. ప్రదాని రాక సందర్భఉగా ప్రభుత్వం యంత్రాంగమ్ముకరపజాప్రతినిదులు భక్తులు సమన్వయముగా పనిచేసి కార్యక్రమం విజయవంతము చేయాలని కోరారు దేశవ్యాప్తంగా శ్రీశైలం క్షేత్రానికి గుర్తింపు ఇవ్వనున్న ఈపర్యటనలో ప్రతి తెలుగు భక్తుడూ పాల్గొని గౌరవించాలన్నారు. భనవాసి వాసు నాగివెంకటేశ్వర్లు నేతృత్వంలో స్థానిక జనసేన కార్యకర్తలు పర్యటన ఏర్నాట్లకు తమవంతు సహకారము అందించేందుకు సిద్దమవ్వాలని పిలుపు నిచ్చారు.

# విజయవాడలో జరిగే వి.ఆర్,ఏ.ల ధర్నాను జయప్రదం చేయండి

**ఆలూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఈ నెల 13 నుండి 15 తేదీలలో విజయవాడ ధర్నా చౌక్ లో వి.ఆర్.ఏ.ల సమస్యల పరిష్కారానికై తలపెట్టిన దీక్షలు, ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ




స్వామి, వి.ఆర్.ఏ.ల సంఘం మండల నాయకులు తిమ్మి నాగరాజు, శ్యాలాదేవి, అనురాధ, నాగరత్న, వెంకటేష్ పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలోని జ్యోతిబసు భవనంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతు వి.ఆర్.ఏ.ల ప్రధాన మైన డిమాండ్లు అయిన వి.ఆర్.ఏ.లకు పే స్కేల్ జీతాలు చెల్లించాలి, నైట్ డ్యూటీలు రద్దు చేయాలి, డి.ఏ.ను జీతంలో కలపాలి, నామినీలను వి.ఆర్.ఏ.లుగా గుర్తించాలి, వి.ఆర్.ఓ. అటెండర్,వాచ్‌మెన్,రికార్డు అసిస్టెంట్ తదితర ఖాళీ పోస్టుల భర్తీలో 70శాతం పోస్టులు వి.ఆర్.ఏ.లకు కేటాయించాలిఅనే డిమాండ్లతో చేపట్టిన రిలే నిహార దీక్షలు, మహా ధర్నాకు విఆర్‌ఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన తహాసిల్దార్

**పత్తికొండ, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలంలోని రామచంద్రపురం మరియు పుచ్చకాయలమాడ గ్రామాలలో వ్యవసాయశాఖ అధికారులు చేపట్టిన ఈ పంట నమోదు కార్యక్రమాన్ని మండల తహాసిల్దార్ హుస్సేన్‌బాష, వ్యవసాయశాఖ అధికారి ఏ.వెంకటరాముడు



ఆధ్వర్యంలో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కి సంభంధించిన రైతులు సాగు చేసిన పంటల వివరాలు పంట నమోదు ప్రక్రియ నందు రైతు సేవా కేంద్ర సిబ్బంది నమోదు చేసిన పంటల వివరాలు సరిగా ఉన్నవో లేదా అని తహాసిల్దార్ పరిశీలించారు. ఈ పంట నమోదు గడువు ఈ నెల 25 వరకు ఉంటుందని ఈ పంట నమోదు చేయించుకోని రైతులు త్వరగా చేయించుకోవాలని వారు తెలిపారు. అలాగే కుసుమ పంట వేయడానికి ఆసక్తిగల రైతులు విత్తనాల కొరకు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని వారు తెలిపారు. ఆర్.ఐ. శ్రీనువాసులు, వీఆర్వో సాగర్‌రెడ్డి, వ్యవసామయ విస్తరణాధికారి రియాజ్‌బాష, పత్తికొండ రైతు సేవా కేంద్ర సిబ్బంంది ప్రఖ్యాతి, రాణి, శివలింగం పాల్గొన్నారు.

# ఎల్‌ఎల్‌సీ కాలువను పరిశీలించిన టీబీబీ ఛైర్మన్ ఎస్ఎస్ పాండే

**హొళగుంద, అక్టోబరు 8, ప్రభాతవార్త ;** రైతులకు సకాలంలో నీరు అందిస్తామని తుంగభద్ర బోర్డు ఛైర్మన్ ఎస్.ఎస్.పాండే, బోర్డు సెక్రటరీ ఓఆర్‌కే రెడ్డి, టీబీబీ ఈఈ నారాయణ్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎల్ఎల్‌సీ కాలువపై 143 కి.మీ. నుంచి 156 కి.మీ. వరకు పరిశీలించినట్లు వారు తెలిపారు. ఇటీవలే



జరిగిన కాలువ సీసీ లైనింగ్ పనులను, నీటి ప్రవాహం, డీపీలు, అక్విడేట్లను పరిశీలించినట్లు చెప్పారు. వీరితో పాటు ఎసడీఓలు హుసేన్‌బాషా, సురేష్‌కుమార్, ఎల్ఎల్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

# లాయర్ కిషోర్ రాకేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలి.

**కర్నూలు, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడి చేసిన లాయర్స్ కిషోర్ రాకేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం




ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సి మహేష్ సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు మాట్లాడుతూ గత సోమవారం దేశానికి అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై సీనియర్ లాయర్ రాకేష్ కిషోర్ పురాతన విగ్రహం కేసు విషయంలో వాదనలో భాగంగా ఆర్కే లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కు సంబంధించిన విషయం వారి పర్మిషన్ అవసరం అని ప్రధాన న్యాయమూర్తి తెలియజేస్తుండగా సీనియర్ లాయర్ రాకేష్ కిషోర్ సనాతన ధర్మాన్ని అవమానిస్తావా అని ప్రధాన న్యాయమూర్తి పై అగ్రహం వ్యక్తం చేస్తూ బూటు తీసి విసరడానికి ప్రయత్నించగా అతనిని సెక్యూరిటీ సిబ్బంది నివారించడం జరిగిందని వారన్నారు. ఈ సంఘటనపై ప్రధానమంత్రి గాని హోంమంత్రి గాని స్పందించకపోవడం చాలా బాధాకర మని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే లాయర్ రాకేష్ కిషోర్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి.అశోక్. కోటమ్మ. అంజి.స్వాములు ఏ ఐ వై ఎఫ్ నగర్ నాయకులు చంటి, శివ, శేఖర్ ఐఎస్ఎఫ్ నగర్ అధ్యక్షులు అభి, పాల్గొన్నారు.

# 10న మండల స్థాయి స్కూల్ గేమ్స్

**జూపాడుబంగ్లా, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఈ నెల 10న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీలు ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని మండల ఎస్‌జిఎఫ్ కో-ఆర్డీనేటర్ డి.స్వామన్న ఒ ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, చెస్, యోగా, షటిల్ బ్యాట్మింటన్, అథ్లెటిక్స్ వంటి క్రీడలు నిర్వహిచబడుతాయని ఆయన తెలిపారు.

# జిఎస్టీ సంస్కరణలతో.. కులమతాలకతీతంగా లబ్ధి

- మోడీ పర్యటనను విజయవతం చేయండి
- గ్రామాల్లో వర్గాలుగా ఏర్పడితే సహించేది లేదు
- అభివృద్ధికి అందరు సహకరించండి : డోన్ ఎమ్మెల్యే కోట్ల



ఫోటో 8, ఎన్‌డిఎల్ 17ః సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

బేతంచెర్ల, అక్టోబర్ 8, ప్రభాతవార్తః దేశ ప్రధాని నరేంద్రమోడీ జిఎస్టీలోతీసుకువచ్చిన సంస్కరణలతో కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా అందరికి లబ్దిచేకూరుతుందని ఇది అంత చిన్నవిషయం కాదని సాహసోపేతమైన నిర్ణయమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయ అవరణలో ప్రధాని మోడీ పర్యటన విజయవంతంపై కూటమి నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 16న ప్రధాని నరేంద్రమోడీ కర్నూలుకు రానున్న సందర్భంలో టిడిపి, బిజెపి,జనసేన నాయకులు కలిసి కట్టుగా పనిచేసి మహిళలు, రైతులు పార్టీల సానుభూతిపరులతో అధిక సంఖ్యలో జనాలను తరలించి పర్యటనను విజయవంతం చేయాలని హితవు పలికారు. నాడు స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్వర్గీయ పివి నరసింహారావు ప్రధానిగా కర్నూలుకు రావడం జరిగిందని నాడు ఎన్నో పథకాలు మనకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా హంద్రీనీవా ప్రాజెక్టులాంటివి చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవల కేంద్ర మంత్రులతో మాట్లాడడం ద్వారా పది టిఎంసిల నీరు ఇచ్చేందుకు అనుమతి లబించిందని దీంతో డోన్, ప్యాపిలితో పాటు బేతంచెర్ల మండలంలోని చెరువులను నింపేందుకు రెండు ఏళ్ళల్లో పనులు పూర్తిచేస్తామన్నారు. దీనిద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కలిసి కట్టుగా గ్రామాల అభివృద్ధికి పనిచేసి ప్రశాంతంగా ఉండేలా చూడాలన్నారు. 1970లో నా రాజకీయప్రవేశం మొదలయి నాటి నుండి ప్రశాంతతను కోరుకోవడమే లక్ష్యంగా ఉందని దీనికి ఏవ్వరు వ్యతిరేకంగా వ్యవహారించినా సహించబోనని గట్టిగానే హెచ్చరించారు. ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేయడంలో పక్క ప్రణాళికతో కూటమి పార్టీల నాయకులందరు సమన్వయంతో మహిళలను పార్టీల సానుభూతి పరులను, ప్రజలను అధిక సంఖ్యలో తరలించి డోన్ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా పనిచేయాలని హితవు పలికారు. ఈసమావేశంలో టిడిపి మండల కన్వీనర్ యల్లా నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ, సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, బిజెపి నాగ మోహన్‌రెడ్డి, జనసేన నాయకులు చల్లా మద్దిలేటి, పట్టణ మండల నాయకులు భీమేశ్వర్‌రెడ్డి, సొసైటి ప్రసిడెంట్ ఉన్నం చంద్రశేఖర్, ఎరికలి చెరువు శివ, వర్ధన్‌రెడ్డి, అడ్వకేట్ భాస్కర్‌రెడ్డి, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 2029లో ఆలూరులో టిడిపి జెండా.. ఎగురవేస్తాం

- గ్రూపు రాజకీయాలు ఉండవు : వైకుంఠం జ్యోతి



ఆలూరు,అక్టోబరు 8,ప్రభాతవార్త: రానున్న 2029 ఎన్నికలలో ఆలూరులో టిడిపి గెలిచి జెండా ఎగురవేస్తామని నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఇబ్రహీం కాంప్లెక్స్‌లో టిడిపి నియోజకవర్గ విస్తృస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ జోనల్ 5 ఇంచార్జ్ బీద రవికుమార్, ఎంపి బస్తిపాటి నాగరాజు, వాల్మీకి ఫౌండేషన్ చైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతు 30 సంవత్సరాలుగా టిడిపి కోసం పోరాడుతున్నామని, 2029లో జెండా ఎగరవేయాడానికి ప్రతి నాయకుడుని, కార్యకర్తను కలుపుకొని స్తానిక ఎన్నికలలో సత్తాచాటుతామని ఆమె తెలిపారు. ఇకపై నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు ఉండవని, పార్టీ గెలుపే లక్ష్యంగా అందరిని ఒకే తాటిపైకి తెచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. త్వరలోనే అన్ని మండలాలలో పర్యటించి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారిస్తామన్నారు. అలాగే మండల నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పార్టీని ప్రజలలోకి తీసుకెళతామన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూచి వైకాపా తప్పుడు ప్రచారాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, గత వైకాపా పాలనలో అయిదేళ్ళు రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక వెనుకబడి పోయిందని, టిడిపి అధికారంలోకి వచ్చిన 17 నెలలోనే సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో అందరికి అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన అర్ధరాత్రి వచ్చిన పలుకుతామని ఎవరు అధైర్యపడవద్దని ఆమె కార్యకర్తలకు తెలిపారు. ఆరు మండలాల టిడిపి కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## శక్తి యాప్‌లను సద్వినియోగం చేసుకోండి



కర్నూలు విద్య, అక్టోబర్ 8, ప్రభాతవార్తః శక్తియాప్ సేవలను సద్వినియోగం చేసుకొని మహిళలు, విద్యార్థులు అపత్కాల సమయంలో రక్షణ పొందవచ్చని కర్నూలు సబ్ డివిజన్ శక్తి టీమ్ సభ్యులు అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాల మేరకు సిఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు శక్తియాప్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బుధవారం 212 మంది విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ప్రభుత్వ డైట్ కళాశాల బి తాండ్రపాడు నందు విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో వాట్సాప్ నం. 7993485111కు కాల్‌చేసినా, మేసేజ్ చేసినా పోలీసులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపడతారన్నారు. అత్యవసర సమయాల్లో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా డయల్ 112, 181, చైల్డ్‌మ్యారేజ్ 1098, సైబర్ క్రైం 1930, ఎస్‌ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో కర్నూలు సబ్ డివిజన్ శక్తి టీమ్ సభ్యులు డి శ్రీనివాసులు, వై మద్దిలేటి, వన్‌స్టాప్ సెంటర్ ఎఎస్ఐ జి శ్రీనివాసులు, కళాశాల స్టాఫ్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల దిశా సిఐ గౌతమిరెడ్డి మహిళలకు సూచనలు సలహాలు



కొలిమిగుండ్ల, అక్టోబర్ 8,ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో బుధవారం నంద్యాల దిశా పోలీస్‌స్టేషన్ సిఐ గౌతమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినిలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ శక్తియాప్ గురించి, ఫోక్సో చట్టం గురించి సైబర్ నేరాలపై, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి మరియు ఫోన్‌లో కొత్తలింకులు వస్తే వాటిని ఓపెన్‌చేయడం ద్వారా కలిగే నష్టాల గురించి మహిళలకు, విద్యార్థినిలకు అవగాహన, సూచనలు, సలహాలు ఆమె అందజేశారు. ఈకార్యక్రమంలో కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు, ఎస్ఐ గోపాల్, పోలీసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది



నంద్యాల, అక్టోబరు 8,ప్రభాతవార్తప్రతినిధి దైవము కంటే ముందుగా పలికే పదము గురువు తర్వాత దైవము అంటారు అందుకు సమాజములో ఉపాధ్యాలయ వృత్తి ఎంతో ఉన్నతమైదని రాష్ట్ర న్యాయ ,ముస్లీమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. బుదవారము అంధ్రప్రదేశ్ ప్రవేటు అండ్ ఎయిడెడ్ స్కూల్సు మేనేజిమెంటు అసోషియేషన్ (అపుస్మా) వారి అధ్వర్యంలో స్థానిక అర్కెఫంక్షన్‌హాలునందు అపుస్మాబెస్టు టీచర్సు అవార్డు కార్యక్రమంలో నిర్వహించారు ఇందులో మంత్రి యన్‌యండి ఫరూక్ పాల్గొనిఉత్తమ ఉపాద్యాయులను సన్మానించారు. ఈసందర్భము ప్రభుత్వం ప్రభుత్వం పాఠశాల్లో పని చేస్తున్న ఉపాద్యాయులకు ఉత్తమ ఉపాద్యాయుని ఎంపిక చేసి అవార్డులు ఇస్తుందిన అలాగే ప్రవేటు, ఎయిడెడ్ పాఠశాల్లో ఉన్న వారికి కూడా ఇవ్వాలని కోరారు. ఇక్కడ ప్రభుత్వంతో పని లేకుండా వారి పాఠశాల్లో పని చేస్తున్న వారికి అవార్డుఉ ఇవ్వడము చాలా శుభపరిమాణమన్నారు.

## మాజీ ఎంపిటీసి నాగేంద్రను పరామర్శించిన ఎమ్మెల్యే



ఆలూరు,అక్టోబరు 8,ప్రభాతవార్త: ఆలూరు మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామంలో మాజీ ఎంపిటీసి నాగేంద్ర గత కొన్ని రోజులుగా ఆనారోగ్యంతో భాధపడుతున్న ఆయనను బుధవారం నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి అన్ని విధాలుగా తోడుగా అండగా ఉంటామని భరోసా ఇస్తు త్వరగా కోలుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దహోతూరు ఎంపిటిసి, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల హెచ్వోడీస్ తో సమీక్ష సమావేశం



కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని విభాగాల హెచ్వోడి తో ఐవిఆర్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ హాస్పిటల్ ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ చేయడానికి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. ఒపి మరియు ఐపి, డిశ్చార్జ్ ఫార్మసీ అన్ని డేటా ఎంట్రీ ప్రాసెస్ ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్ మరియు మానిటరింగ్ చేయాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు. పలు విషయాలపై సమీక్ష ప్రధానమంత్రి పర్యటనకు సిబ్బంది సిద్ధం ప్రధానమంత్రి వర్యులు ఈ నెల 16 వ తేదీ పర్యటన దృష్ట్యా వైద్య సిబ్బందికి సంబంధించిన మెడికల్ టీంలు సిద్ధంగా ఉండాలని సంబంధించి హెచ్వోడీ లను ఆదేశించారు. ఈనెల 16వ తేదీ వరకు అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల హెచ్వోడీలతో సమీక్షా సమావేశం - వైద్య సేవలలో సమయపాలన, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి అని అన్నారు. ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది పేషంట్స్ కు అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హెచ్ఓడీలకు ఆదేశించారు. క్యాజువలిటీ కి వచ్చే కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధించిన హెచ్వోడిలకు ఆదేశించారు. ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ కు వచ్చే పేషెంట్లు ఇమ్మీడియట్ గా అడ్మిషన్ అయ్యేవిధంగా చూసుకోని వారికి ఆయా విభాగాలకు షిఫ్ట్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఆసుపత్రి సడన్ సర్ప్రైజ్ విజిట్ సమయంలో విధుల్లో లేని అసిస్టెంట్ ప్రొఫెసర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు సెక్యూరిటీ మరియు శానిటేషన్ ఆసుపత్రి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని, శానిటేషన్ సిబ్బంది అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ మరియు శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. డా. వెంకటరమణ, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్, డా. హరిచరణ్, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీస్, డా. శ్రీనివాసులు, డా. లక్ష్మీబాయి, డా. మాధవి శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్, డా. శివబాల, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలించిన ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి

: ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి ట్యాంక్ శుభ్రంచేయించనీ కాంట్రాక్టర్‌పై ఆగ్రహం



పగిడ్యాల, అక్టోబరు 8, ప్రభాతవార్త నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం సమీపంలో రక్షిత మంచి నీటి వసతి కల్పించేందుకు కోట్లాది రూయాలు వెచ్చించి నంద్యాల వాటర్ స్కీమ్ పథకం కింద తెలుగుదేశం హాయాంలో నాటి ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నిర్మాణం చేపట్టడం జరిగింది. పగిడ్యాల మండలం, జూపాడు బంగ్లా మండలాలలోని గ్రామాలకు తాగునీటి వసతి కల్పించేందుకు లక్ష్మాపురం, జూపాడుబంగ్లా ఒకేచోట సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లను నిర్మించారు. అయితే అధికారుల పర్యవేక్షణ లేక సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను కాంట్రాక్టర్ యేళ్ల తరబడి శుభ్రంచేయనందున ప్రజలు నీళ్ల తాడం వల్ల అనారోగ్యాల భారిన పడుతున్నారు స్నానం చేస్తే అలర్జివస్తుందనీ గ్రామస్తులు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అమె బుధవారం లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను సందర్శించారు. వైసిపి హాయాంలో కాంట్రాక్టు తీసుకున్నారు. సమ్మర్‌స్టోరేజ్ టా ్యంకుల నుండి పగిడ్యాల మండలం, జూపాడుబంగ్లా మండలాలకు తాగునీరు సరఫరా అవుతుందన్నారు. వైసిపి కాంట్రాక్టర్ డబ్బులు తీసుకుని ట్యాంకును శుభ్రం చేయకపోవడం ఏమిటి, వాళ్లకు బాధ్యత లేదా అని ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ మగ్బూల్‌ను ఎంపి ప్రశ్నించారు. కాంట్రాక్ట్‌తీసుకుని ఎందుకు శుభ్రం చేయిండంలేదు. వెంటనే శుభ్రం చేయించాలి. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీకి ఎంఎల్‌ఏలను పంపడంలేదు కాంట్రాక్టర్లను అసెంబ్లీకి పంమనీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డకి సూచించారు. కాంట్రాక్టర్ పనిచేకుంటే ప్రజలు అనారోగ్యాల బారినపడి మృత్యువాతకు గురయితే ఎవరు బాధ్యత వహిస్తారనీ ఆంగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి దృష్టిలో వుంచుకుని కాంట్రాక్టర్ చేయకపోతే అధికారులు మీరన్నా చేయించాలి కదా అని డిఈని అన్నారు. తక్షణమే ఫోన్ చేసి కాంట్రాక్టర్‌తో మాట్లాడండి పనిచేస్తారా లేదా తెలుసుకొండి లేకుంటే బాగుండదనీ ప్రజల ప్రాణాలతో చలగాటం అడుతారా అనీ మండిపడ్డారు. వైసిపి అధికారంలో ఉన్నప్పటి నుండి 5యేళ్ల ట్యాంక్ శుభ్రం చేయకపోవడం ఏమిటి, డబ్బులు తీసుకుని పనిచేయకుండా కూర్చుంటారా అని అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో పనిచేయిచాలనీ డిఈ ని ఎంపి ఆదేశించారు. ప్రజలు నీళ్ల తాగవద్దని సర్పంచ్ సుజాతకు, సురేష్‌రెడ్డికి గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలో నీళ్లతాగవద్దని దండోరా వేయించామనీ సురేష్‌కుమార్‌రెడ్డి ఎంపి దృష్టికి తెచ్చారు. ఏదైనా జరిగితే టిడిపి ప్రభత్వం తప్పిదమనీ వైఎస్ఆర్ వాళ్లు వున్నారన్నారు. వైఎస్ఆర్‌వాళ్లకు ఎందుకు ఈపని ఎవరు కాంట్రాక్టర్ అని అడగగా వైఎస్ఆర్‌సిపి నాయకులు పుల్యాల నాగిరెడ్డి అని ఎంపికి సమాధానం చెప్పారు. పగిడ్యాల మండల వైఎస్ఆర్ అధ్యక్షుడా ! నందికొట్కూరు ఇన్‌చార్జీ పరోక్షంగా అన్నారు. ముందజాగ్రత్తగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించడానికి వచ్చానన్నారు. మెంటెనెన్స్‌కు ఎంత డబ్బులు మంజూరు అయ్యాయి ఎంత ఖర్చుచేశారు లెక్కలు బయట పెట్టాలనీ డిఈ మగ్బూల్‌ను ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి అదేశించారు. ఈకార్యక్రమంలతో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగేంద్రమకుమార్, గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, సురేష్‌కుమార్‌రెడ్డి, శేఖర్, రాఘవ, మద్దిలేటిగౌడు, గ్రామస్తులు ముచ్చుమర్రి ఎస్ఐ కె.నరేంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- భారీ వర్షాలకు దెబ్బతిన్న ఉల్లి రైతులను ఆదుకోవాలని వినతి



కోడుమూరు,అక్టోబర్ 8, ప్రభాతవార్త ః రబీ సీజన్‌లో సాగు చేసుకునే రైతులకు కూటమి ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన శనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం ఎదుట బుధవారం వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ప్రభుత్వం మంజూరు చేసిన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హజరైన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి రైతులనుద్ధేశించి మాట్లాడారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం రైతులకు ప్రభుత్వం 25 శాతంతో శనగ విత్తనాలతో పాటు, వేరు శనగ విత్తనాలను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది భారీ వర్షాల మూలంగా ఉల్లి పంటలు దెబ్బతిన్నాయని, వీటికి కూటమి ప్రభుత్వం త్వరలో ఆదుకుంటుందని హామీచ్చారు. అంతే గాక ప్రతి మండల కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం పత్తి దిగుబడులకు క్వింటాళ్లకు 7వేల 710 రూపాల ప్రకారంగా అందజేస్తుందన్నారు. అదే విధంగా వేరు శనగ, కంది, మొక్క జొన్న పంటలకు కూడా ప్రభుత్వం రైతులకు ఆశించిన మేరకు గిట్టుబాటు ధరలను కల్పించడం జరిగిందన్నారు. అంతే గాక కోడుమూరు నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు సాగు నీటిని అందిస్తున్నామన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారుల బృందం ఎమ్మెల్యేకి పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

**ఉల్లి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే ః** కోడుమూరు పట్టణ శివారులో వర్షాదారం కింద రైతులు సాగు చేసిన ఉల్లి పంటలను ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు భారీ వర్షాల మూలంగా నష్ట పోయిన పంటలకు ప్రభుత్వం నుంచి పరిహారం అందించాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే రైతులతో మాట్లాడారు. అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు కూటమి ప్రభుత్వం త్వరలో పరిహారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు వ్యవసాయ అధికారి రవిప్రకాష్ గౌడ్, ఇవోఆర్డీ మంజుల, మండల టీడీపీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, స్థానిక మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ ఎల్లప్పనాయుడు, లద్దగిరి సింగిల్ విండో అధ్యక్షుడు పట్టెక్రిష్ణ, స్థానిక టీడీపీ శ్రేణులు గోపాల్‌నాయుడు, బలరామ్, మాడల్ స్కూల్ చైర్మన్ మధు, మాల మహనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మునిస్వామి, బడెసా గౌడ్, అయ్యప్ప, బ్రీటీష్ రాముడు, బిజెపి నాయకులు మహేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ ఉక్కపోత కు తట్టుకోలేక సైకిల్ ఎక్కిన మాజీ సింగిల్ విండో కన్వినరు





కోవెలకుంట్ల, అక్టోబరు 8,ప్రభాతవార్త వైసిపి పార్టిలోఫ్యాన్ ఉక్క పోతకు తట్టుకోలేక కోవెలకుంట్ల మాజీసింగిల్ విండో కన్వినరు జోరాశి శంఖరరెడ్డి పోట్టిపాడు గువ్వల సుబ్బారెడ్డి సారథ్యంలో బిసి సమక్షంలో సైకిల్ ఎక్కిరు. కోవెలకుంట్ల మండలం జోలదోరాశి గ్రామానికి చెందిన శంఖరరెడ్డి గత10 సంవత్సరాలు నుండి వైసిపి పార్టిలో కొనసాగుతున్నారు. గతంలో అమన సోదరు రామేశ్వరరెడ్డి కూడా వైసిపి పార్టిలో కొనసాగారు అయితే అయన మరణం తర్వాత శంఖరరెడ్డి సురుకుగా వైసిపి పార్టిలో క్రియాశీలకంగా వ్యవహరించారు. అందులో బాగంగా వైసిపి ప్రభుత్వ హయాంలో కోవెలకుంట్ల సింగిల్ విండో కన్వినరుగా కొంత కాలం పాటు పదవిలో కొనసాగారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల వైసిపిని వీడి పొట్టిపాడు సుబ్బారెడ్డి సారథ్యంలో అయనతో అయన కుటుంబ సభ్యులు, బందువులు అనుచరులు, మొత్తంరాష్ట్ర రోడ్డుభవనీలు, పెట్టుబడులు మౌళిక వసతుల శాఖ మంత్రి సమక్షంలో తెలుగు దేశం పార్టి తీర్థము పుచ్చుకున్నారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతు అక్కడ ప్యాన్ ఉక్కపోతకు తట్టుకోలేక సైకిల్ ఎక్కానని చెప్పారు. గ్రామంలో గతంలో ఉన్న తెలుగు తమ్ములతో కలిసి పని చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో మంత్రికి జోలదోరాశిని సర్పంచు పదవిని బహుమతిగా ఇస్తామని చెప్పారు.

## కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు

- గ్రావెల్‌తో పనులు చేపట్టిన అధికారులు



మంత్రాలయం, అక్టోబరు08, ప్రభాతవార్త; మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి, సింగరాజనహళ్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాలకు కోతకు గురయ్యింది. తద్వారా రెండు గ్రామాల ప్రజలు రవాణా చేయడానికి ఇబ్బందులు పడ్డారు. రెండు గ్రామాల ప్రజలు ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్డుకు మరమ్మతులు చేయాలని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన టీడీపీ ఇన్‌చార్జి వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. అధికారులు బుధవారం సుమారు ఐదు టిప్పర్‌ల గ్రావెల్ వేసి మరమ్మతులు చేశారు. సమస్యను విన్నవించిన వెంటనే రోడ్డుకు మరమ్మతు పనులు చేయించిన ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికిరెండు గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ బసప్ప, టీడీపీ నాయకులు గంగన్న, నరసింహులు, వీరేష్, నభిసాబ్, ఈరన్న, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు మాజీ న్యాయమూర్తి దంపతులు



బనగానపల్లె, అక్టోబర్ 8, ప్రభాతవార్తః హైకోర్టు మాజీ న్యాయమూర్తి శేషశయానరెడ్డి దంపతులు బుధవారం సొంత గ్రామమైన టంగుటూరు గ్రామం చేరుకొని గ్రామ దేవత పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. వీరి సతీమణి జస్టిస్ ప్రవీణ ప్రస్తుత తెలంగాణ మానవహక్కుల సంఘం సభ్యులుగా ఉన్నారు. బుధవారం వీరు టగుంటూరు పెద్దమ్మ ఆలయం చేరుకోగానే అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు రామగంగిరెడ్డి వారికి స్వాగతం పలికి వారికి అమ్మవారి పూజా కార్యక్రమాలు చేయించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన అతిథ్యాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్ నాయక్, విఆర్వో శివరామయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనవనంది చైర్మన్‌ను సన్మానించిన ఎం.పి.బైరెడ్డి శబరి



నందికొట్కూరు,అక్టోబరు 8,ప్రభాతవార్త: అపోస్మా వారి ఆధ్వర్యంలో నంద్యాలలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో నందికొట్కూరు శ్రీనవనంది పాఠశాల చైర్మన్ బి.శ్రీధర్‌ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి సన్మానించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అపూస్ మా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే చేతులమీదుగా జాబ్‌మేళా వాల్ పోస్టర్లు విడుదల

ఆదోనిలీగల్, అక్టోబరు08, ప్రభాతవార్త; ఈనెల 14వ తేదీన ఆదోని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వైఎంకే స్కూల్ క్యాంపస్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పార్థసారథితెలిపారు. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో బుధవారం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎల్.ఆనంద్‌రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులమీదుగా వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలలో 11 బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల్లోపు నిరుద్యోగ యువతీ, యువకులు ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. నిరుద్యోగులు హాజరై ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9177413642, 9703993995 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

